


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

ఆదివారం 16 నవంబర్ 2025

పేజీలు - 08


## గంజాయి విక్రయిస్తున్న
# ముఠా అరెస్ట్

**రూ,1,15,000 లక్షల విలువ గల గంజాయి**
**రూ 96000 వేల విలువ గల టాబ్లెట్లను స్వాధీనం**

**జిల్లా ఎస్పీ నచ్చితే విశ్వనాథ్ వెల్లడి**



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** కడప నగరంలో శుక్రవారం పోలీస్ ట్రైనింగ్ సెంటర్ వద్ద గంజాయి విక్రయిస్తున్న సురభి మహేష్ తోపాటు ఎనిమిది మందిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ.1,15,000 విలువగల సుమారు 23.580 కేజీల గంజాయిని మరియు రూ.96000 విలువ గల 1620 డెబిట్కు, 100 ఎంజి టాబ్లెట్లను, మొబైల్ ఫోన్‌లను రిమ్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారని, జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాధ్ షెల్కే వెల్లడించారు. శనివారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి సరఫరా చేయడంలో ప్రధాన ముద్దాయిగా ఉన్న సురభి మహేష్ నిందితుడి పైన గతం లో అనేక ప్రాంతాలలోని పులివెందులలో ..మిగతా 2పేజీలో

## ఖాజీపేట పోలీసు స్టేషన్‌ను మైదుకూరు
# డిఎస్పీ అకస్మిక తనిఖీ

వార్త 6వ పేజీలో

# అటకెక్కిన రోడ్ల వెడల్పు



**ప్రతిపాదనకే డబుల్ రోడ్డు**

**వాహనదారులకు తప్పని ఇక్కట్లు**

**మరుగునపడిన ఎక్స్ లాన్ సర్వే**

**ఇంకా ఒక వరుసలోనే ఉన్న రహదారులను వెడల్పు చేయడంలో ఆర్ అండ్ బిప్రణాళిక సిద్ధం చేసిన ఆచరణలో సాధ్యం కావడం లేదు ప్రధాన రోడ్లను డబుల్ రోడ్డులుగా మార్చేందుకు ప్రతిపాదన దశలోనే ఉన్నాయి సింగల్ రోడ్లు గుంతలు పడి అద్వానంగా తయారై వాహనదారులు ప్రజలు నానా ఇక్కట్లు పడుతున్నారు ఎన్నో ఏళ్లుగా అధ్వానంగా ఉన్న సింగల్ రోడ్లకు మోక్షం లభించడంలేదుఅందులోజమ్మలమడుగునుంచిపెద్ద పసుపులమీదుగాఉలవపల్లె కొత్తపల్లె పర్లపాడు అర్కటవేముల సోమాపురం వెంగళాయ పల్లె వద్ద అనుసంధానం చేసే ఈ రోడ్డు అద్వానంగా ఉంది సింగల్ రోడ్డును గతంలో డబుల్ రోడ్డు గా మార్చేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు**

**రాజుపాళెం,మేజర్ న్యూస్:**
గత 2019లో బెంగళూరులోని ఎక్స్ లాన్ సర్వే సంస్థ ఈ రోడ్డును సర్వే చేసి 21 కిలోమీటర్ మేర డబుల్ రోడ్డుకురూ 30 కోట్లు అవసరమవుతాయని అంచ నాలు రూపొందించడం జరిగింది రోడ్లు వెడల్పుతో పాటు వంకల వద్ద హై లెవెల్ వంతెనలను నిర్మించేందుకు ప్రతిపాదించారు రోడ్డు విస్తరణ భాగంగా భూ సేకరణ చేసేందుకు అప్పటి కడప జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ పర్లపాడు గ్రామాన్ని సందర్శించడం జరిగింది ప్రొద్దుటూరు-జమ్మలమడుగు నియోజకవర్గ గ్రామాలకు అనుసంధానంగా ఉన్న ఈ ప్రధాన రోడ్డు కు మోక్షం లభించడం లేదు ఈ రోడ్డు వెంబడి వంకలకు ఉన్న లో లెవెల్ కాజువే లవల్ల వర్షాకాలంలో రాకపోకలు నిలిచిపోతున్నాయి కొత్త పల్లె వద్ద వంకపర్లపాడు సమీపంలో మడు వంక అర్కటవేముల వంకతో వాహనదారులకు ఇబ్బందిగాఉంది ఇప్పటికే భూ సేకరణపూర్తయి నిర్మాణం చేపట్టబోతున్నప్రొద్దుటూరు- చాగలమర్రి రెండు వరుసల జాతీయ రహదారి440కి వెంగళాయపల్లె గ్రామం వద్ద ఈ రోడ్డు అనుసంధానంగా ఉంటుంది ఈరోడ్డును డబుల్ రోడ్డు గా మార్చి అభివృద్ధి చేస్తే ఈ రోడ్డు వెంబడి ఉండే గ్రామాల ప్రజలకు సౌకర్యంగా ఉండటమేకాకుండా వాహనదారులకు ఇబ్బంది లేకుండా ఉంటుంది అర్కటవేముల నుంచి పొట్టిపాడు ఉప్పవాగు కాలనీమీదుగా ప్రొద్దుటూరుకు వెళ్లే సింగల్ రోడ్డు అద్వానంగా తయారైంది రోడ్డు వెంబడి గుంతలు పడి వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు ఈ రోడ్డును ..మిగతా 2పేజీలో

## స్వయంభు లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలోన్నిధిలో...
# వైభోపేతంగా కోటి దీపోత్సవం

**పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో దీపోత్సవ కార్యక్రమం**

**భక్తులకు కైలాసగిరి శివలింగం అలంకారంలో దర్శనం**

**పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ**

**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గంలో వల్ల వారి పల్లె గ్రామంలో వెలిసియున్న శ్రీ స్వయంభు లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రధాన అర్చకుడు పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో కార్తీకమాసం సందర్భముగా నాలుగవ శనివారం స్వామివారికి ఎంతో ప్రీతికరమైన రోజు సందర్భముగా దాతల సహకారముతో కోటి దీపోత్సవం మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు పెంచలయ్య స్వామి మాట్లాడుతూ గత రెండు సంవత్సరముల నుంచి అత్యంత వైభవంగా కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. బద్వేల్ నియోజకవర్గం వల్లెరవారి పల్లె గ్రామములో వెలసిన స్వయంభు లక్ష్మీనరసింహస్వామి ..మిగతా 2పేజీలో



## మహిళల భద్రత
# సైబర్ నేరాలపై అప్రమత్తం..

**ఎమర్జెన్సీ పరిస్థితుల్లో 112 ప్రజలకు అండ**

**ఎస్పీ ఆదేశాలతో గ్రామాల్లో ఎస్సై పెద్ద ఓబన్న**



**వల్లూరు,మేజర్‌న్యూస్ :** ప్రజలు శాంతియుతంగా జీవించాలని గ్రామాల్లో మహిళలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వల్లూరు ఎస్సై పెద్ద ఓబన్న అన్నారు, పెద్ద లేబాక, కేబిజే నగర్‌లో శనివారం మహిళలకు ..మిగతా 2పేజీలో

## గంజాయి విక్రయిస్తున్న ముఠా అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

హత్య కేసు, ప్రొద్దుటూరులో రెండు సుమో దొంగతనం,కిడ్నాప్ కేసులు, తిరుపతిలో దోపిడీ కేసు, చాపాడులో హత్యాయత్నం కేసు, పెండ్లిమర్రిలో దొంగతనం,అర్మ్స్ యాక్ట్ కేసు, సిద్దవటంలో ఐచర్ లారీ దొంగతనం కేసు, జమ్మలమడుగులో దొంగతనం కేసు, కడప టౌన్ లోని పలు పోలీసు స్టేషన్ లలో మరియు కర్ణాటక రాష్ట్రంలోని చిక్‌బళ్లాపూర్‌లో గంజాయి కేసులు ముద్దాయిగా ఉన్నాడని సురభి మహేష్ పైన చిన్నచౌక్ పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీట్ కూడా ఉన్నది. అతని పైన నమోదు అయిన కేసులలో అరెస్ట్ అయ్యి జైలు కూడా పోయి వచ్చాడని, జైలు ఉన్న సమయంలో అతనికి ఒరిశా రాష్ట్రానికి చెందిన ఇంద్రజిత్ అనునతనితో పరిచయం అయినది. తర్వాత కొత్త వ్యక్తులు అయిన ప్రస్తుతం అరెస్ట్ కాబడిన కిరణ్ కుమార్, రహంతుల్లా, అబ్దుల్ రజాక్, మనికంట, అల్తాఫ్ నాగేంద్ర, మన్సూర్, శివ ప్రశాంత్‌లతో ఒక గ్యాంగ్‌గా ఏర్పాటు చేసుకుని, ఈ గంజాయి వ్యాపారంతో పాటుగా కర్నూలుకు చెందిన మెడికల్ షాప్ యజమాని నాగేంద్రతో చేతులు కలిపి, గంజాయితో పాటు టాబ్లెట్లను యువతకు అమ్ముతూ, అక్రమ లాభార్జన పొందుతూ, వచ్చిన లాభాలను అందరూ పంచుకుంటూ తమ విలాసవంతమైన తిరిగేవారని తెలిపారు.. వీరందరి పైన కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పి ప్రకాష్ బాబు, కడప డిఎస్పి వెంకటేశ్వర్లు, రిమ్స్ సి ఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై సుభాష్ చంద్రబోస్, తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో వ్యక్తి అరెస్ట్



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని చిన్న రంగాపురం గ్రామంలో శుక్రవారం జరిగిన గొర్ల వంశీకృష్ణ(30) హత్య కేసులో నిందితుడు పప్పూరు రాఘవేంద్ర వ్యక్తిని అరెస్టు చేసినట్లు పులివెందుల అర్బన్ ఎస్ఐ సీతారాం రెడ్డి తెలిపారు. శనివారం అర్బన్ పోలీస్ స్టేషన్లో ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వంశీకృష్ణ అనే వ్యక్తి రాఘవేంద్ర భార్యతో సన్నిహితంగా ఉంటున్నాడని, అలాగే ఈ సన్నిహితం మరికొంత దారితీ సిందేమోనని అనుమానంతో నిన్న సాయంత్రం చిన్న రంగాపురం గ్రా మం వద్ద అతను కత్తితో దాడి చేశాడని, ఈ దాడిలో వంశీకృష్ణకు తీవ్ర గాయాలు కావడంతో పులివెందుల సర్వజనఆస్పత్రికి తీసుకు వెళ్లడం జరిగిందని మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యంలో చనిపోయాడని తెలిపారు. ఈ హత్యకు అనుమానమే ముఖ్య కారణంమేనని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుభాన్, హెడ్ కానిస్టేబుల్ మల్లారెడ్డి, నూరు బాషా ఉన్నారు.

## మహిళల భద్రత - సైబర్ నేరాలపై అవగాహన

(మొదటి పేజీ తరువాయి)

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించి మహిళలకు భద్రత, సైబర్ నేరాల నివారణపై పోలీసులు వివరణాత్మకంగా సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఎస్సై పెద్ద ఓబన్న మాట్లాడుతూ గ్రామాల్లో మహిళలు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రత్యేకించి ఒంటరిగా ఉన్నప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు, బంగారు ఆభరణాలు ధరించినప్పుడు బయట తిరిగేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరి అని, గ్రామాల్లో కొత్త వ్యక్తులు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు, సమస్యలు ఏవైనా వచ్చినప్పుడు లేదా ఎమర్జెన్సీ పరిస్థితుల్లో 112 నంబర్‌కు కాల్ చేస్తే పోలీసులు తక్షణమే స్పందిస్తారని భరోసా ఇచ్చారు, అలాగే గ్రామాల్లో గొడవలు రాకుండా శాంతియుత వాతావరణం కొనసాగాలని కోరారు, జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు గ్రామాల్లో మహిళలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలను పోలీస్ శాఖ విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు, సైబర్ మోసాలు, అనుమానాస్పద ఫోన్ కాల్స్, సోషల్ మీడియా మోసాలు వంటి అంశాలను గుర్తించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూడా మహిళలకు వివరించారు, పోలీస్ శాఖ తరపున ఇటువంటి అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని, మహిళల భద్రతకు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు..

## స్వయంభు లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలోన్నిధిలో వైబోపేతంగా కోటి దీపోత్సవం





(మొదటి పేజీ తరువాయి)

దేవస్థానం నందు వేకువ జాము నుంచి ప్రత్యేక పూజ, అభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగినది తదుపరి మధ్యాహ్నం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది, అన్న ప్రసాద కైంకర్యం నిర్వహించిన వారు బద్వేల్ పట్టణముకు చెందిన పాపుదీప్పు చెంచి రెడ్డి ధర్మపత్ని సుజాత గార్లు తదుపరి ఆలయం లో కోటి దీపోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం లో జిల్లా నలు మూలల నుండి అధిక వేలాది మంది భక్తులు పాల్గొని ఈశ్వరి ని రుద్రాభిషేకం పూజ కార్యక్రమం తిలకించి ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన దీప సామాగ్రిని భక్తులు భక్తి శ్రద్దలతో వేలిగించారు, వచ్చిన భక్తులు మాట్లాడుతూ స్వామి ఆలయ దగ్గర ప్రతి సంవత్సరం మేము కోటి దీపోత్సవంలో పాల్గొంటున్నామని ఏర్పాట్లు ఆలయ నిర్వహకులు చాలా బాగా చేస్తూ ఉంటారని డబ్బు కు ప్రాధన్యత లేకుండ అందరిని ఒకే విధముగా చూస్తూ ఉంటారు అని ఈ కోటి దీపోత్సవం లో మేము పాల్గొనడం మా పూర్వజన్మ సుకృత పలముగా భావిస్తున్నామని తెలిపారు,వేద పండితులు మాట్లాడుతూ కార్తీక మాసం లో శివ కేశవ లను పూజిస్తే ఎనో జన్మల పుణ్యం కలుగుతుంది అని అలాగే ఇలా ఈవిధముగా దీపోత్సవ కార్యక్రమంలో నిర్వహించడం వలన సాక్షాత్ ఆ భగవంతుని మనము ఆ ద్వీపము ద్వారా స్వామి వారిని ప్రత్యక్షంగా చూడవచ్చు అని అలాగే దీపోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం వలన మనకి ఉన్న ఆర్థిక బాధలు అష్ట కష్టాలు తొలగి ఎనో ప్రయోజనాలు కలిగి ఆ శివ కేశవ ల స్వాముల సంపూర్ణ ఆశీర్వచనం కలుగుతుందని అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని కమిటీ వారు భక్తులు కోటి దీపోత్సవం మహోత్సవములు పాల్గొని కోటి వత్తులువెలిగించేందుకు భక్తుల కోసం ప్రత్యేకంగా టేబుల్ ల పై దీపాలను అలంకరింప చేశారు పూజా కార్యక్రమం అనంతరం భక్తులు కోటి దీపాలను వెలిగించి భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. కోటి దీపోత్సవ ము కు సహకరించన వారు విజయ స్టోర్ అధినేత సముద్రాల విజయ్ కుమార్ ధర్మపత్ని అమృతవల్లి అలాగే అల్పాహారం కోలాటం కైంకర్యం నిర్వహించినవారు రామానబోయిన సూర్యుడు ధర్మపత్ని మునెమ్మ మరియు సౌండ్ సిస్టమ్ హరి ధర్మపత్ని వెన్నెలదీపోత్సవం కార్యక్రమం లో అలంకరణ కైంకర్యం నిర్వహించినవారు తిరుమల సప్లయర్స్ అధినేత కొండా వెంకటరమణారెడ్డి ధర్మపత్ని సిద్దేశ్వరి ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా నలుమూలల నుండి పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించేందుకు దాతలు స్వచ్ఛందంగా విరాళాలు ఇస్తూ ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. మన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ముఖ్యంగా వలపల్లె గ్రామస్తులు దాతల సహకారంతో కార్యక్రమంలో తిలకించేందుకు వచ్చిన భక్తులకు అందజేశారని అల్పాహార విందును ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అట్టకెక్కిన.. రోడ్లవెడల్పు

(మొదటి పేజీ తరువాయి)

డబుల్ రోడ్డుగా మార్చేందుకు గతంలో ప్రొద్దుటూరు ఆర్ అండ్ బి అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసిన మోక్షం లభించడం లేదు ఈ రోడ్డులో వర్షాకాలంలో మడు వంక ఉధృతంగా ప్రవహించడం వల్ల అర్కటవేముల గ్రామం వద్ద రాకపోకలునిలిచిపోతున్నాయి ప్రతినిత్యం వాహనాలతో రద్దీగా ఉండే ఈ రెండు ప్రధాన రోడ్లను ఆర్ అండ్ బి అధికారులు డబుల్ రోడ్లుగా మార్చేందుకు చొరవ చూపాలని గ్రామప్రజలు వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కుంభగిరిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ - పడావో కార్యక్రమం



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలంలోని కుంభగిరి సచివాలయంలో శుక్రవారం బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అట్లూరు మండల ఎంపీడీవో వెంగమునిరెడ్డి, అట్లూరు ఎంఈఓ విలియం రాజు, కడప డిసిపియు ఔట్ రీచ్ వర్కర్ యూనస్ భాష, సూపర్వైజర్ విజయమ్మ లు పాల్గొని బేటి బచావో బేటి పడావో కార్యక్రమం బాలికల భవిష్యత్తు పైన వివరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలకు మంచిగా ఉన్నత చదువులను చదివించాలన్నారు బాల్య వివాహ నిరోధక చట్టం సెక్షన్ 3 ప్రకారం 18 ఏళ్లు నిండని అమ్మాయి 21 ఏళ్లు నిండని అబ్బాయి పెళ్లి చేసుకుంటే ఆ వివాహం చెల్లదని బాల్య వివాహం జరిపించినా ప్రోత్సహించినా వారికి రెండు చట్ట ప్రకారం రెండు సంవత్సరాలు జైలు శిక్ష లక్ష రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని బాలల రక్షణ పిల్లలపై లైంగిక నేరాల నిరోధక చట్టాల గురించి తెలియజేశారు 18 సంవత్సరాల లోపు పిల్లలకు ఎలాంటి సమస్యలు ఉన్నా జిల్లాలోని బాలల సంక్షేమ సమితిని ఆశ్రయించాలని కోరారు, పిల్లలు లేని దంపతులు ఎవరైనా ఉంటే చట్టపకారం కారా నియమనిబంధనలు ప్రకారం దత్తత తీసుకోవాలని దత్తత జిల్లా కలెక్టర్, కారా అధ్యక్షులు వారి ఆధ్వర్యంలో దత్తత ఇవ్వడం జరుగుతుందన్నారు పిల్లలు లేని దంపతులు అనధికారికంగా దత్తత తీసుకుంటే చట్టపకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు పిల్లలను దత్తత పొందాలనుకునే వారు ఎవరైనా ఉంటే కొత్త కలెక్టరేట్ కార్యాలయంలోని శిశు గృహ, లేదా స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ కడప కార్యాలయంలోని డి బ్లాక్‌లో సంప్రదించాలని కోరారు. అనంతరం బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయిం చారు. ఈ కార్యక్రమంలో అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాల కొండు రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ కోనేటి గంగమ్మ, ఎంపీటీసీ చిన్న గంగయ్య, బద్వేల్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివ, సచివాలయ సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె నిద్రతో ప్రజలకు మరింత భరోసా

### ఖాజీపేట సిఐ వంశీధర్



**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** మండలంలోని దుంపల గట్టు గ్రామంలో ఖాజీపేట సీఐ వంశీధర్, ఆధ్వర్యంలో పోలీసులు శనివారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామస్థులతో సమావేశం నిర్వహించి. వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. చిన్నచిన్న విషయాలకు ఆవేశాలకు లోనుకాకుండా సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. సమస్యలుంటే తమను ఆశ్రయించాలన్నారు.

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

### విద్యార్థులలో వ్యాసరచన స్ఫూర్తి - 170 మంది పాల్గొని ప్రతిభ ప్రదర్శన జిల్లా గ్రంథాలయంలో ఉత్సాహభరిత పోటీలు



**కడప, మేజర్‌న్యూస్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన రెండో రోజు కార్యక్రమాలు ఉత్సాహభరితంగా సాగాయి, ఉదయాన్నే స్వాతంత్ర సమరయోధుల, జాతీయ నాయకుల జీవిత చరిత్రలను తెలియజేసే పుస్తకాలను ప్రత్యేక ప్రదర్శనగా ఏర్పాటు చేశారు, మధ్యాహ్నం భాగంలో విద్యార్థుల్లో పుస్తక పఠన అలవాటు పెంపొందించడం లక్ష్యంగా వ్యాసరచన పోటీలను నిర్వహించారు, కడప నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 170 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు, క్రియాశీల కార్యక్రమంలో జెవివి జిల్లా అధ్యక్షుడు సమీర్ భాష విద్యార్థులను ప్రోత్సహించారు, ఆయన మాట్లాడుతూ విజ్ఞాన ప్రేరణకు ఇలాంటి పోటీలు ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు, గ్రంథాలయ అధికారులు విజేతలకు ముగింపు కార్యక్రమంలో బహుమతులు అందజేయనున్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. పుష్ప రాజ్, ఆర్. ప్రతాపుడు సి. మంజులవాని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## యువత ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ఉపాధి కల్పన, నైపుణ్యాధికారులు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అధ్వర్యంలో వైఎస్సార్ జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించుటకై శనివారం పోరుమామిళ్ళలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రామిరెడ్డి ఆధ్వర్యంలో "జాబ్ మేళా" జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి నెలలో జాబ్ మేళా జిల్లాలోని అన్ని ప్రాంతాలలో నివర్వహిచడం జరుగుతుందని, విద్యార్హతలకు అనుగుణంగా ఈ జాబ్ మేళా కు హాజరై మీకు నచ్చిన ఉద్యోగంలో స్థిరపడాలని అన్నారు. జిల్లా నైపుణ్యధికారి విజయ్ వినయ్ కుమార్ హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నిరుద్యోగ యువతి యువకులకు ప్రభుత్వం జాబ్ మేళాల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రిన్సిపాల్ రామిరెడ్డి మాట్లాడుతూ జాబ్ మేళాలో 12 కంపెనీలు పాల్గొన్నాయని, దాదాపు 315 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో మొత్తం 136 మంది ఎంపికయ్యారని, ఎంపికైన వారికి ఆయా కంపెనీల ప్రతినిధులు నియామక పత్రాలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు స్కిల్ సెంటర్ శిక్షకులు మోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీలాపురంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛంధ్ర పై ర్యాలీ

### గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, ఎంపీడీవో జె. సుబ్బారెడ్డి




**దువ్వూరు, మేజర్‌న్యూస్:** దువ్వూరు మండలం నీలాపురం గ్రామపంచాయతీలో శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛంద్ర పై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో జె. సుబ్బారెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో వీధులన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరూ మీ ఇంటి దగ్గరికి వచ్చే చెత్త బండిలో చెత్త వేయాలని ప్రజలకు సూచించారు. పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది, క్లాప్ మిత్ర వారు, ప్రజలందరూ కలిసి ర్యాలీ నిర్వహించారు. "వ్యక్తిగత పరిశుభ్రత, సామాజిక పరిశుభ్రత"పై ప్రజలకు, విద్యార్థులకు చేయించారు. అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామసభనిర్వహించి పారిశుద్ధ్య పై ప్రజలకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌పల్లె రామయ్య, డిప్యూటీ ఎంపీడీవో హరి కృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ. శివకుమార్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన కుక్క దాడి

### చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** గత కొన్ని రోజుల క్రితం కుక్క దాడిలో తీవ్రంగా గాయపడిన పల్లోలి లక్ష్మీ నరసయ్య (39) అనే వ్యక్తి శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు వెంగళాయపల్లె ఎస్సీ కాలనీకి చెందిన పల్లోలి లక్ష్మీనరసయ్య కొన్ని రోజుల క్రితం కూలి పని నిమిత్తం చాగలమర్రి మండలం కలగొట్ల పల్లెకు ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా మార్గ మధ్యంలో మూత్ర విసర్జనకు రోడ్డుపై ఆగడంతో కుక్క దాడి చేయడం జరిగిందని మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు ముఖం పై కుక్క తీవ్రంగా దాడి చేయడంతో లక్ష్మీ నరసయ్యను మెరుగైన చికిత్స కోసం కడపకు తరలించారు అక్కడ చికిత్స తీసుకున్న ప్రయోజనం లేకుండా పోయింది సుమారుగా ఇప్పటికే రెండు లక్షలకు పైగాచికిత్స కోసం ఖర్చుపెట్టినట్లు తెలిసింది మృతునికి భార్య నరసమ్మ ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు ఎలాంటి ఆస్తిపాస్తులు లేకుండాకూలి పని తోనే జీవనాధారంగా బతుకుతున్న లక్ష్మీ నరసయ్య కుక్కదాడిలో మృతి చెందడంతో ఆ కుటుంబంలో పెద్దదిక్కును కోల్పోయారు ప్రభుత్వపరంగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి ఎంపీడీవో మహబూబ్ బీ



కలసపాడు, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కలసపాడు ఎంపీడీవో మహబూబ్ బీ కోరారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబడిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం ప్రతి నెల మూడో శనివారం నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం నాడుగ్రీన్ ఆంధ్రప్రదేశ్ థీమ్‌గా నిర్వహించడమైనది. కలసపాడు మండలంలో మహానంది పల్లె గ్రామ పంచాయతీలో నందు మొక్కలు నాటించి వాటి యొక్క ఆవశ్యకతను ప్రజలకు తెలియజేసి ప్రతి ఇంటికి ఒక మొక్కను నాటుకోవాల్సిందిగా తెలియజేస్తూ తమ పరిసర ప్రాంతాలను పరి శుభ్రంగా ఉంచుకోవాల్సిందిగా తెలియపరచడమైనది. మహానంది పల్లె గ్రామపంచాయతీలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించి మొక్కలు నాటి వాటి యొక్క ఆవశ్యకత గురించి తెలుపడమైనది. మరియు మహానంది పల్లె గ్రామపంచాయతీలో క్లీన్ అండ్ గ్రీన్ థీమ్ లో భాగంగా మహానందిపల్లె పాఠశాల నందు హ్యాండ్ వాష్ కార్యక్రమము, వ్యక్తిగత పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించి, పరిసరాల పరిశుభ్రత తోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలుపుతూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా ఉండవలసినదిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ బీ తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది ఈ.కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీ. మురళీమోహన్ పంచాయతీ కార్యదర్శి అంగన్వాడి సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు సచివాలయ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామాన్ని సందర్శించిన రాష్ట్ర శిల్పారామాల సీఈఓ స్వామి నాయుడు



**కడప రిమ్స్, మేజర్‌న్యూస్:** కడప శిల్పారామాన్ని రాష్ట్ర శిల్పారామాల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి.స్వామి నాయుడు సోమవారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన శిల్పారామంలోని గేట్ ఎంట్రీ, అంఫిథియేటర్, గేమ్స్ ఏరియా, బోటింగ్ ప్రాంతం వంటి విభాగాలను పరిశీలించారు. బోటింగ్ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించిన అనంతరం బోటింగ్ బ్రిడ్జ్ పనితీరును పరిశీలించి కడప అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటసుబ్బయ్య సూచించిన పలు సాంకేతిక సూచనలను సమీక్షించారు. అలాగే బోటింగ్ పాండు మధ్యభాగంలో గ్రీనరీ ఏర్పాటుచేసి చిన్న స్థాయి బర్త్‌డే ఫంక్షన్?లు నిర్వహించేందుకు అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. శిల్పారామం పరిసరాల్లోని మౌలిక సదుపాయాలను కూడా ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని శిల్పారామాల కంటే కడప శిల్పారామానికి అత్యధికంగా ప్రజలు వస్తున్నారని అందువల్ల అన్ని విధాలుగా అభివృద్ధి పనులను చేపడతామన్నారు. త్వరలోనే పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతామని హ్యాండీక్రాఫ్ట్ మ్యూజియాన్ని కూడా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం పరిపాలన అధికారి ఎస్. కృష్ణ ప్రసాద్, అసిస్టెంట్ ఇంజినీర్లు వెంకటసుబ్బయ్య, విజయవాడ ఏఈ యస్వంత్, శిల్పరామం సిబ్బంది పాల్గొన్నారు.

## వన్యప్రాణుల సంరక్షణపై భాగస్వామ్యం కావాలి

### అటవీ క్షేత్రాధికారి పి.బాలసుబ్రమణ్యం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వన్యప్రాణుల సంరక్షణపై ప్రజలు భాగస్వామ్యం కావాలని వేంపల్లె అటవీ క్షేత్రాధికారి పి.బాలసుబ్రమణ్యం కోరారు. జిల్లా అటవీ శాఖ అధికారి వినిత్ కుమార్ విశ్వసనీయ సమాచారం మేరకు వేంపల్లె క్షేత్రాధికారి బాల సుబ్రమణ్యం పర్యవేక్షణలో సిబ్బంది ప్రత్యేక దాడి నిర్వహించారు. పాపాగ్ని నది పరిధిలోని కోలవాండ్లపల్లి గ్రామం, చీలేకాంపల్లి బీట్ ప్రాంతంలో నెమలిని వేటాడి చంపిన ఘటనను గుర్తించి, స్థానిక శ్రీరామనగర్ ప్రాంతానికి చెందిన నిందితుడు మెదరి గంగన్నను అదుపులోకి తీసుకున్నారు. సంఘటన స్థలంలో సంబంధిత ఆధారాలు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశారు. నిందితుడిని లక్కిరెడ్డిపల్లి కోర్టుకు హాజరు పరిచినట్లు వేంపల్లె అటవీ క్షేత్రాధికారి వివరాలు వెల్లడించారు. ఎవైనా అనుమానస్పద కార్యకలాపాలను ప్రజలు గుర్తిస్తే వెంటనే అటవీ శాఖకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి పి.వి.సుబ్బయ్య, బీట్ అధికారిణి సుమలత తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

### బద్వేల్‌లో ప్రజాదర్బార్ నిర్వహించిన టీడీపీ ఇన్‌చార్జ్ రితేష్‌రెడ్డి



**బద్వేల్, మేజర్‌న్యూస్:** ప్రజల సమస్యల పరిష్కరించడమే ముఖ్య లక్ష్యమని బద్వేల్ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ రెడ్డి తెలిపారు. బద్వేల్ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శనివారం నాడు, టీడీపీ ఇన్ చార్జ్ రితేష్ రెడ్డి, ప్రజా దర్బారు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు తమ సమస్యలను తెలిపేందుకు బద్వేల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయనికి తరలివచ్చారు. ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో రాసిఇచ్చి ఇంచార్జ్ రితేష్ రెడ్డికి వివరించారు. అర్జీలను స్వీకరించిన రితిష్ రెడ్డి కొన్ని సమస్యలను అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. మరి కొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బారు కార్యక్రమాలు నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆకాంక్షల నెరవేరుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సమస్యల పరిష్కారాల కొరకు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు అర్జీల రూపంలో అందజేశారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయ కులు తదితర నాయకులు పాల్గొన్నారు..

## వ్యక్తిగత పరిశుభ్రత పై ర్యాలీ, మానవహారం

**ముద్దనూరు మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత, సమాజ పరిశుభ్రత పై ముద్దనూరులో ర్యాలీ,మానవహార కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో , ఏర్పాటు చేసిన సమావేశంలో ముద్దనూరు డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత సమాజ పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. ప్రతి ఇంటి నుండి వేరు చేయబడిన, తడి చెత్త, పొడి చెత్తలను గ్రామపంచాయతీ పారిశుద్ధ్య నిర్వహణ కార్మికులకు అందజేయాలని తెలిపారు. ఎక్కడపడితే అక్కడ చెత్తను పారవేయడం వలన గ్రామస్తులకు అనారోగ్య సమస్యలు వస్తాయి అని తెలిపారు. ఇంటి నుండి వేస్ట్ వాటర్ ను రోడ్లపై వదలకుండా ఇంటి వద్దనే ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, అలాగే విరివిగా మొక్కలను నాటుకోవాలని, ఆ అనంతరం ర్యాలీ, మానవహారం కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ పి యం అపర్ణ, ఏపీవో గంగయ్య, ముద్దనూరు గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నరసింహులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నట్లు తెలిపారు.



## చింతకొమ్మదిన్నె శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని చింతకొమ్మదిన్నె శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి పి. ఇబ్రహీం ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజా వైద్యులు డాక్టర్ రాఘవేంద్రరావు ప్రధాన అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, “గ్రంథాలయాలు దేవాలయాల వంటివి. ప్రతి విద్యార్థి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని పుస్తకాలు చదివితే లోకపరిజ్ఞానం పెరుగుతుంది” అని చెప్పారు.అదే విధంగా హెల్త్ సూపర్వైజర్ జనార్దన్ మాట్లాడుతూ, “గ్రంథాలయాలు కనుమరుగవుతున్న తరుణంలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఐటీ శాఖ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గ్రంథాలయాల అభివృద్ధిపైన ప్రత్యేక దృష్టి పెట్టడం అభినందనీయమైన విషయం” అన్నారు.గ్రంథాలయ అధికారి పి. ఇబ్రహీం మాట్లాడుతూ, గ్రంథాలయ వారోత్సవాల సందర్భంలో ఈ నెల 18వ తేదీన విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా బహుమతులు ప్రదానం చేయనున్నట్లు ఆయన ప్రకటించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాఘవేంద్రరావు, జనార్దన్ , స్థానిక హోమియోపతి వైద్యురాలు డాక్టర్ టి. కవితా రాణి, పీహెచ్ఎన్.నాగరత్నమ్మ, నర్సింగ్ ట్యూటర్లు సువార్తమ్మ, భవితా రాణి, విజయభారతి, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనంతో విజ్ఞానం

### గ్రంథాలయ అధికారి ఎస్.నాగాంజలి



**చెన్నూరు మేజర్‌న్యూస్:** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా చెన్నూరు శాఖ గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను నిర్వహించారు.ఈ సందర్భంగా చెన్నూరు గ్రంథాలయ అధికారి ఎస్.నాగాంజలి మాట్లాడుతూ, పుస్తక పఠనం ద్వారా విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకురాలు అరుణ, గ్రంథాలయ అధికారి ఎస్. నాగాంజలి కలిసి విద్యార్థులకు పుస్తకాల ప్రాధాన్యతను వివరించారు.పుస్తకాలు చదవడం వల్ల జ్ఞానం, ఆలోచనలు,దృష్టికోణం విస్తరించడంతో పాటు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని వివిధ పుస్తకాలను ఆసక్తిగా పరిశీలించారు.

## ఆటో డ్రైవర్‌లు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### మైదుకూరు అర్బన్ ఇన్‌స్పెక్టర్ రమణారెడ్డి



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.రమణారెడ్డి సుచించారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మైదుకూరు వనిపెంట రోడ్డులోని అంకాలమ్మ గుడి దగ్గర ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని. యూనిఫామ్ తప్పనిసరిగా ధరించి ఆటో నడపాలని.అలాగే తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని. తప్పని సరిగా ఇన్స్యూరెన్స్, ఫిట్ నెస్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని. డ్రైవర్ సీటు ప్రక్కన అదనపు సీట్లు పెట్టుకొని ప్రయాణికులను ఎక్కించుకోరాదని.మోటార్ వాహనాల చట్టం నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు. పై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ రమణారెడ్డితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యక్తిగత, సమాజ పరిశుభ్రత థీమ్‌తో స్వర్ణాంధ్ర -స్వచ్ఛంధ్ర

### బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ - మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి

**బద్వేల్ (గోపవరం) మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమరియు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర -స్వచ్ఛంధ్ర కార్యక్రమం ప్రతి నెల మూడవ శనివారం కార్యక్రమంలో భాగంగా శనివారం బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉదయం కోటవీధిలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల నందు వ్యక్తిగత, సమాజ పరిశుభ్రత అనే థీమ్ తో స్వర్ణాంధ్ర -స్వచ్ఛంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలోని విద్యార్థులకు వ్యక్తి గత పరిశుభ్రతపై అనే అంశంపై వివరించారు. ప్రతి ఒక్కరు తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా మనము ఏమైనా పదార్థాలు తినేటప్పుడు పరిశుభ్రత పాటించ లన్నారు.ఈ కార్యక్రమానికి రెవెన్యూ డివిజన్ అధికారి వారితో పాటు మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి , డిప్యూటీ డిఎం%డ% హెచ్ వో మల్లేష్ ,సిడిపిఓ శ్రీ దేవి ,బద్వేల్ మరియు గోపవరం తహశీల్దార్లు, అదే భాస్కర్ రాజు, త్రిభువన్ రెడ్డి , ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారామిరెడ్డి ,బద్వేల్ పట్టణ సబ్



ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ గ ,జయరాం రెడ్డి , స్కూల్ ఎడ్యుకేషన్ ,మెడికల్ అండ్ హెల్త్ , ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్, మెప్మా అధికారులతో పాటు ఇతర తదితర డిపార్ట్మెంట్ అధికారులు, ప్రజలు మరియు విద్యార్థులు హాజరయ్యారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతో రోగాలు దూరం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో “వ్యక్తిగత మరియు సామాజిక పరిశుభ్రత” అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. కార్యక్రమ ప్రారంభంలో విద్యార్థులు మరియు అధ్యాపకులు ముందుగా సాసా ప్రతిజ్ఞ స్వీకరించి పరిశుభ్ర సమాజ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని సంకల్పించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. నారాయణ రెడ్డి అధ్యక్షత వహించారు.అనంతరం నారాయణ రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత వ్యక్తిగత ఆరోగ్యానికి మాత్రమే కాకుండా సమాజ రక్షణకు కూడా అత్యంత కీలకమని పేర్కొన్నారు. పరిశుభ్రత అలవాట్లు రోజువారీ జీవితంలో తప్పనిసరిగా పాటించాలని విద్యార్థులు, అధ్యాపకులకు సూచించారు.ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ సుభాన్ మాట్లాడుతూ పరిశుభ్రత మన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తుందని, చిన్న చిన్న అలవాట్లతో పెద్ద మార్పులు తీసుకురావచ్చని తెలిపారు. విద్యార్థులు శుభ్రమైన దుస్తులు, పరిశుభ్రమైన పరిసరాలు, సురక్షితమైన నీరు వంటి అంశాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.వీ. కృష్ణారెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత, వ్యర్థాల సక్రమ నిర్వహణ, శుద్ధి చేసిన నీటి వినియోగం వంటి అంశాలను వివరించారు. అనంతరం విద్యార్థులు సరైన పద్ధతిలో హ్యాండ్‌వాష్ చేసే విధానాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛమైన పరిసరాల కోసం కట్టుబడి పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## ఎంఈవో కార్యాలయాన్ని ప్రారంభించిన బీటెక్ రవి



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం మండల కేంద్రంలో ఎంఈవో కార్యాలయాన్ని శనివారం మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి జిల్లా విద్యాశాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. నాకు ఎంతో సంతోషం గర్వం విద్యారంగ అభివృద్ధి కుటుంబ ప్రభుత్వానికి అత్యంత ప్రధానమైన అంశం గ్రామీణ ప్రాంతంలో నాణ్యతమైన విద్య పారదర్శక వ్యవస్థ ప్రతి విద్యార్థికి అందుబాటులో ఉండే సౌకర్యాల కోసం మేము కట్టుబడి ఉన్నాం ఈ కార్యాలయ ప్రారంభం ద్వారా మండలంలోని పాఠశాలలో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఉపయోగపడుతుందని నేను విశ్వసిస్తున్నాను ఈ కార్యక్రమంలో తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి సింహాద్రిపురం మాజీ జెడ్పిటిసి పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి మండల టిడిపి నాయకులు పుష్పాల శ్రీధర్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ పి జి గోవర్ధన్ రెడ్డి పులివెందుల టిడిపి సోషల్ మీడియా చైర్మన్ వర్ధన్ రెడ్డి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో - పరిశుభ్రతపై అవగాహన

### కోటిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిల ర్యాలీ




**కడప మేజర్‌న్యూస్ :** పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అన్న సందేశాన్ని ప్రజల్లో విస్తృతంగా చాటేందుకు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాంలో భాగంగా స్థానిక ప్రభుత్వ కోటిరెడ్డి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు శుక్రవారం కడప నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు, ర్యాలీకి ప్రారంభం పలికిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సలీం భాష మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు, విద్యార్థులు ప్రజల్లో వ్యక్తిగత మరియు సామాజిక పరిశుభ్రతపై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని చేశారు, విద్యార్థినిలు ర్యాలీ సమయంలో పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం ఆరోగ్యంగా ఉండుదాం ఆరోగ్యమే మహాభాగ్యం ప్రతిరోజు స్నానం సంపూర్ణ ఆరోగ్యం చేతులు శుభ్రం-ఆరోగ్యం పదిలం వంటి నినాదాలను పురపాలక ప్రాంతంలో మార్మోగించారు, ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మదన్మోహన్, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కోఆర్డినేటర్ డాక్టర్ ఎల్. రాజమోహన్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యం

### ఎంపీడీఓ కిరణ్ మోహన్ రావు




**చెన్నూరు మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను కచ్చితంగా పాటిస్తేనే రోగాలు దరిచేరవని ఎంపీడీఓ కిరణ్ మోహన్ రావు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర (సాసా) కార్యక్రమం మేరకు ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే కార్యక్రమాల భాగంగా శనివారం గ్రామ పంచాయతీలో పరిశుభ్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సర్పంచ్ సిద్ధిగారి వెంకటసుబ్బయ్య అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన వ్యక్తిగత పరిశుభ్రత, సమాజ పరిశుభ్రత,వ్యర్థాల నిర్వహణ,శుభ్రమైన పరిసరాల అవసరం వంటి అంశాలపై ప్రజలకు వివరంగా అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ పంచాయతీ కూడలి నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.మానవహారంగా ఏర్పడి పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేలా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శి రాజేష్,సానిటేషన్ సిబ్బంది,స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## దువ్వూరు ఎస్ఐగా ధనుంజయుడు బాధ్యతలు స్వీకరణ



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు పోలీసు స్టేషన్లో నూతన ఎస్ఐగా జె. ధనుంజయుడు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇతను ప్రొద్దుటూరు టూటౌన్ నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ వినోద్ కుమార్ బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా మీడియాతో ఎస్ఐ ధనుంజయుడు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా ఉంచుతామని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై దృష్టి పెడతామని, ప్రజల సమస్యలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ప్రజలు నేరుగా తనను కలిసి సమస్యలను పరిష్కరించకోచ్చునని ఆయన తెలిపారు. శాంతిని నెల కొల్పడంలో తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా బచ్పన్ ఉత్సవ్ వేడుకలు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** చిల్డ్రన్స్ డే సందర్భంగా ఎస్ బి ఐ మరియూ నేచర్ స్వచ్ఛంద సంస్థ పెద్దజొన్నారం ప్రాథమిక పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల తల్లితండ్రులు, పాఠశాల సిబ్బంది మరియూ ఎస్బిఐ ఫౌండేషన్ వైద్యులు డా.కే ఆర్ ప్రభంజన్ బాలల హక్కుల ప్రాముఖ్యతపై మాట్లాడారు. ఈ శిబిరం ద్వారా పిల్లలు మరియు తల్లిదండ్రులకు ప్రాథమిక ఆరోగ్యంపై అవగాహన కల్పించడం జరిగింది. శిబిరంలో చేతులు సరిగా కడుక్కోవడం, సరైన హ్యాండ్వాషింగ్ పద్ధతి, ఇన్ఫెక్షన్ల నివారణ. దంత పరిశుభ్రత, సరైన బ్రషింగ్ విధానం, రోజుకు రెండు సార్లు బ్రష్ చేయడం, కావిటీల నివారణ. ప్రాథమిక ఆరోగ్య అవగాహన, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, సాధారణంగా వచ్చే పిల్లల వ్యాధుల గుర్తింపు మరియు నివారణ. పిల్లల హక్కుల అవగాహన: పిల్లల భద్రత, విద్య, ఆరోగ్యం, దుర్వినియోగం నుండి రక్షణ వంటి మౌలిక హక్కులపై అవగాహన, పిల్లల పోషకాహారం, భావోద్వేగ సహాయం, వృద్ధి పర్యవేక్షణ, సురక్షిత గృహ వాతావరణం, ఆరోగ్య సమస్యలను తొందరగా గుర్తించే విధానాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఫౌండేషన్ తరుపున కే బంగారు బాబు ,ఎస్బిఐ డాక్టర్. కే ఆర్ ప్రభంజన్ ,ఫార్మసిస్ట్ ఎస్ మహేశ్వరి ,ల్యాబ్ టెక్నీషియన్: గౌస్ మొహిద్దిన్ ,స్టాఫ్ నర్స్ దీప్తి, వెహికల్ ఆపరేటర్ మహబూబ్‌భాషా పాల్గొన్నారు.

## గ్రంధాలయం లో పుస్తక ప్రదర్శన




**తొండూరు మేజర్‌న్యూస్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది ఈ పుస్తక ప్రదర్శనలో గ్రంథాలయంలోని అన్ని రకాల పుస్తకాలను విద్యార్థులకు పరిచయం చేయడం జరిగినది. పాల్గొన్న విద్యార్థుల సంఖ్య 30 మరియు ఈ కార్యక్రమం ను గ్రంథాలయాధికారి స్వరూప రాణి ఏర్పాటు చేయడం జరిగినది.

## రోడ్డు భద్రత పై అవగాహన




**ముద్దనూరు మేజర్ న్యూస్:** ముద్దనూరు సిఐ దస్తగిరి ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. స్థానిక పాత బస్టాండ్ లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురికి అవగాహనను కల్పించడం జరిగింది.

## మహిళలు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

### జెండర్ రిసోర్స్‌సెంటర్ ప్రారంభించిన డిఆర్‌డిఏ పిడి రాజ్యలక్ష్మి

**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన పెండ్లిమర్రి వెలుగు కార్యాలయంలో శనివారం నాడు జరిగిన జెండర్ రిసోర్స్ సెంటర్‌ను పిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్యలక్ష్మి ప్రారంభించారు. మండల సమాఖ్య వార్షిక మహాసభ కార్యక్రమంలో భాగంగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్న సదుద్దేశంతో ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తోందని వాటిలో ఈ జెండర్ కమిటీ ఒకటిని మహిళలు ఏదైనా ఇబ్బందులకు గురైనప్పుడు ఈ జెండర్ రిసోర్స్ సెంటర్ ను ఆశ్రయిస్తే వారికి అండగా నిలబడుతుందని తెలుపుతూ ప్రతి మహిళ మంచి జీవనోపాధి కలిగి ఆర్థికంగా ఎదగాలి అంటే గ్రామ సంఘాలు మండల



సమాఖ్య లు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, ముఖ్యంగా మండలంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా చాలామంది సభ్యులు వ్యవసాయం చేస్తున్నారని ఈ పంటల ద్వారా పండిన ఆహారాన్ని మహిళలు చిన్నపిల్లలు తినటం వల్ల ఆరోగ్యరీత్యా బలంగా ఉంటారని, త్వరలో మండలంలో స్మార్ట్ కిచెన్ ద్వారా పాఠశాలలకు ఒకే చోట వంట చేసి అన్ని పాఠశాలలకు పంపిణీ చేస్తారని ఈ బాధ్యతలు కూడా మండల సమాఖ్య లకే



అప్ప చెబుతారని మహిళలు వీటిని కూడా సక్రమంగా నిర్వర్తించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆమె అభిప్రాయపడ్డారు... అనంతరం మండల సమాఖ్య నూతన కార్యవర్గ సభ్యులుగా అధ్యక్షురాలు గా ఎస్. స్వర్ణలత ఉపాధ్యక్షురాలు గా వై. నాగ వేణి కార్యదర్శిగా రేవతి ఉప కార్యదర్శిగా ఎల్. భాగ్యమ్మ కోశాధికారిగా లక్ష్మీ కేశవ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి సంస్థ ఏ.పీ.డి ప్రసాద్, పెండ్లిమర్రి మండల అభివృద్ధి అధికారి జగన్మోహన్ రెడ్డి, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ నందిమండలం బ్రాంచ్ మేనేజర్ నరేష్,, పెండ్లిమర్రి బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రభు తేజ, జెండర్ ఏ.పి.ఎం శివప్రసాద్, బాలస్వామి, భాగ్యమ్మ, జగదీశ్వరి లీగల్ కంప్లైంట్స్ కోఆర్డినేటర్ గంగరాజు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు లక్ష్మీదేవి, గంగిరెడ్డి, గోపాల్, నాగభూషణం, రామ నాగయ్య, అకౌంటెంట్ తులసి పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో అవకతవకలు

### పేదలకు చికిత్స అందని ద్రాక్షగా మార్చిన వైనం
### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాషా

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అవినీతి కారణంగా పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ బాషా ఆరోపించారు. శనివారం ఉదయం ఆసుపత్రిని సందర్శించిన ఆయన మీడియాతో మాట్లాడారు. ఆసుపత్రిలో డాక్టర్లు తక్కువగా ఉండడం, ముఖ్యంగా సీటీ స్కాన్, ఎంఆర్ఐ సేవలు పూర్తిగా నిలిచిపోయిన పరిస్థితి నెలకొన్నదని చెప్పారు. రోజుకు 60%-%80 వరకు చేయాల్సిన ఎంఆర్ఐ, సీటీస్కాన్‌లు ఇప్పుడు 10%-%15కే పరిమితమైపోయాయని, ఆంక్షల కారణంగా పేద రోగులకు చికిత్స అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఆర్ఐ, సీటీ స్కాన్ కాంట్రాక్ట్‌లో భారీ అవినీతి చోటుచేసుకుందని ఆయన ఆరోపించారు. ఇప్పటి వరకు ప్రభుత్వానికి ఉచితంగా ఇవ్వాల్సిన సేవలను, రోగుల నుంచి ?3,000 చొప్పున వసూలు చేస్తున్నారని, మొత్తం 7 కోట్ల రూపాయల మేర ప్రజా ధనం దోచుకున్నారని అన్నారు. కాంట్రాక్టర్‌తో కలిసి సుమారు 7 కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు ఆరోపించారు. ఒక సాధారణ పేద మనిషి పరీక్ష కోసం రోజులు రోజులు తిరగాల్సి వస్తోందని, ఒక సిటీ స్కాన్ చేయించుకోవాలంటే తప్పనిసరిగా అడ్మిట్ అవ్వాలనే కొత్త నియమాలు పెట్టి ప్రజలను వేధిస్తున్నారని, ఈ నియమాలు ఎక్కడున్నాయి, ఎవరు పెట్టారని ఆయన ప్రశ్నించారు. ఎన్ఆర్ఐ అకాడమీ ఆఫ్ సైన్స్ విజయవాడ యాజమాన్యం, పువ్వాడి భాస్కర్, దామోదర్ గుప్తా ప్రొద్దుటూరు ప్రజల దగ్గర దోచుకున్న సొమ్మును తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ అవినీతి వ్యవహారానికి బాధ్యులు ఎవరో ప్రభుత్వం వెంటనే వెల్లడించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. పేదల నుంచి అక్రమంగా వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇవ్వాలని, ప్రజల్ని మోసం చేసిన కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్ చేయాలన్నారు. ప్రతి పేదవాడికి న్యాయం జరిగే వరకు తీము పోరాడుతాని, ఆసుపత్రిలో ఏ ఒక్కరు అయినా లంచం అడిగితే వెంటనే తమకు



తెలపాలని సూచించారు. ప్రజల తరఫున నిలబడి చర్యలు తీసుకునే బాధ్యత తమపై ఉంటుందని వివరించారు. జిల్లా అధికారుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తామని, ప్రతీ వారం ఆసుపత్రిని సందర్శించి పరిస్థితిని సమీక్షిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోసంగి వెంకట సుబ్బారెడ్డి, సిపిఐ ఏరియా కార్యదర్శి సుబ్బారాయుడు పాల్గొన్నారు.

## రాచమల్లు మాట విన్నందుకే మున్సిపల్ అధికారులకు నోటీసులు - ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వైసిపి హయాంలో అప్పటి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చెప్పిన మాటలు విని రాచమల్లు అవినీతిలో పాలుపంచుకున్న ప్రొద్దుటూరు మున్సిపాలిటీకి చెందిన 43 మంది ఉద్యోగులకు రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ కమిషనర్ శోకాజ్ నోటీసులు ఇచ్చారని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత వైసిపి హయాంలో ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో ఉన్నటువంటి నిల్వ నగదు 60 కోట్ల రూపాయలను అప్పటి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నాసిరకం పనులు చేసి ఆ డబ్బులు దోచుకున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రొద్దుటూరు నూతన కూరగాయలు మార్కెట్ నిర్మాణ కాంట్రాక్టర్ వద్ద నుంచి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు 15 కోట్ల రూపాయలు కమిషన్ తీసుకున్నాడని, తాత్కాలిక కూరగాయల మార్కెట్లో సైతం షాపులు కేటాయింపులో వ్యాపారస్తులు వద్ద నుంచి కోట్ల రూపాయలు లంచంగా అప్పటి తీసుకున్నాడని ఎమ్మెల్యే ఆరోపించారు. నిత్యం అవినీతిలో మునిగి తేలుతున్న మాజీ ఎమ్మెల్యే సత్యహరిచంద్రుడిలా మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఆయన మాట వలనే ప్రస్తుతం కమిషనర్లు, మున్సిపల్




అధికారులకు షోకాజ్ నోటీసులు పొందారని వివరించారు. ఇకపై ఆయన గురవింద గింజ సమేతలా ఆయన అవినీతి ని కప్పి పుచ్చుకొనేందుకు ఇతరులపై బురద జల్లుతున్నారని విమర్శించారు. తాను కానీ తన కుమారుడు కొండారెడ్డి కానీ ఏ ఒక్కరి వద్ద నుంచైనా ఒక్క రూపాయి డబ్బు తీసుకున్నట్లు నిరూపిస్తే ఆ రోజే తన రాజకీయాలకు స్వస్తి పలుకుతానని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కమాల్ బాష, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామి రెడ్డి, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు, నాయకులు ఘంటశాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నోవేషన్, గ్రీన్ టెక్నాలజీ సెక్షన్ ప్రారంభం

**వేంపల్లె మేజర్‌న్యూస్:** ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో ఇన్నోవేషన్, గ్రీన్ టెక్నాలజీ సెక్షన్ సంస్థ శనివారం ప్రారంభమైంది. డిజైన్ ఇన్నోవేషన్ సెంటర్ కార్యక్రమం ఆధ్వర్యంలో స్థాపించబడ్డ ఈ సంస్థ సుస్థిర, సామాజిక ప్రభావంతో సాంకేతిక ఆధారిత నవీనతలను ప్రోత్సాహించే లక్ష్యాలపై కంపెనీస్ యాక్ట్ 2013 ప్రకారం నమోదు చేశారు. ఈ సెక్షన్ 8 సంస్థ ఎలాంటి లాభాపేక్ష లేకుండా కళలు, వాణిజ్యం, విద్యా, దాతృత్వం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సంక్షేమం వంటి లక్ష్యాలు ప్రోత్సాహించేలా నమోదు చేయబడింది. డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, ఏఓ డా.రవికుమార్, ఆర్థిక అధికారి జీ.రమేష్, అధికారులు దినేష్ రెడ్డి, కోటేశ్వరి, భాస్కరయ్య, డా.తివారి, సెక్షన్ 8 సంస్థ ఎండీ డా.బి.కొండారెడ్డి పాల్గొన్నారు.



# పరిసరాల శుభ్రతపై ర్యాలీ




**పులివెందుల మేజర్‌న్యూస్:** బ్రాహ్మణపల్లె లో 15 నవంబరు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కళాశాల తరపున నిర్వహిస్తున్నామని తెలిపి, వ్యక్తిగత పరిశుభ్రతతోనే మంచి ఆరోగ్యం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ చేతులు శుభ్రంగా కడగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఎటువంటి వ్యాధులు బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. చెట్లు నాటడం వలన, పరిసరాలు పరిశుభ్రత పాటించటం, చెత్తను చెత్తబుట్ట లోనే వేయటం వలన అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండొచ్చని బ్రాహ్మణపల్లె గ్రామస్తులకు కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు అవగాహన ర్యాలీతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారులు డాక్టర్ జయమ్మ, ఇంజినీర్ నజ్మా, అధ్యాపకులు సాయిశ్రీనివాస్, ఎన్.వి సుబ్బారెడ్డి, ఎన్.ఎస్.ఎస్విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.

## పరిశుభ్రత, సామాజిక పరిశుభ్రతపై అవగాహన



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ్ర , స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక మైదుకూరు రోడ్డు లోని రాయలసీమ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో శనివారం డాక్టర్ ఎన్ టి ఆర్ వైద్య విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ టి డి వరుణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వ్యక్తిగత పరిశుభ్రత, సామాజిక పరిశుభ్రత మీద విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిగతంగా పరిశుభ్రంగా ఉండటం వలన ఎన్నో అంటువ్యాధుల బారిన పడకుండా మనల్ని మనం రక్షించు కోవచ్చని తెలిపారు. మనమే మన పరిసరాలను శుభ్రపరుచుకోవడం వలన ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటూ తద్వారా దేశ ఉత్పాదకతను పెంచడంలో కీలకంగా వ్యవహరించి దేశాభివృద్ధికి తోడ్పడుతారని వివరించారు. అనంతరం కొన్ని మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రవిశంకర్ , ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మన డబ్బులు, మన లెక్కలు యాప్‌పై అవగాహన

**ఏపిఎం వెంకటేశ్వర రావు**




**వేంపల్లె మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మన డబ్బులు, మన లెక్కలు యాప్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల సమాఖ్య అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటేశ్వర రావు అన్నారు. శనివారం స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఈ నారీలు, విఓఏ లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాప్ పట్ల అవగాహన కలిగి సత్ఫలితాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిసి రామలింగయ్య, విఓఏ జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో ఎగ్జిబిషన్ బకాయిలు నేను చెల్లిస్తా - టిడిపి హయాంలో బకాయిలు కొండారెడ్డి చెల్లిస్తారా

**మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వైసీపీ పాలనలో తమ నాయకుల ఎగ్జిబిషన్ బకాయిలు తాను చెల్లిస్తానని, టిడిపి హయాంలో వున్న బకాయిలు కొండారెడ్డి చెల్లిస్తారా అని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సవాల్ విసిరారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద రిలే దీక్షా శిబిరం వద్ద ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ ఎగ్జిబిషన్ డబ్బు చెల్లించే విషయంలో అధికార టిడిపి నేత నంద్యాల కొండారెడ్డి ఇటీవల తమ వారి బకాయిలను ప్రస్తావించారని, తాను స్వాగతిస్తున్నానని తెలిపారు. అదేవిధంగా ప్రస్తుతం తాము చేసే దీక్షల సార్ధకత కోసం 2014 నుంచి 19 వరకు వైసీపీ హయంలో చెల్లించని ఎగ్జిబిషన్ బకాయిలు 15 లక్షలు చెల్లిస్తామని, గత రెండు ఏళ్లుగా టీడీపీ హయాంలో చెల్లించాల్సిన జీఎస్టీ 65 లక్షలు చెల్లిస్తారా అంటూ సవాల్ విసిరారు. మున్సిపాలిటీ ఆదాయానికి, ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా కలిసి చెల్లిద్దాం అంటూ ఆహ్వానించారు. దీనికి టీడీపీ నేత కొండారెడ్డి సిద్ధమా అంటూ ప్రశ్నించారు. భవిష్యత్తులో ఏ పార్టీ గుత్తేదారు కూడా ఎగ్జిబిషన్ బకాయిలు చెల్లించకుండా వుండేలా చర్యలు తీసుకుందామని పిలుపునిచ్చారు. 2029లో రాష్ట్రం లో తమ ప్రభుత్వం, ప్రొద్దుటూరు లో తాను గెలిస్తే ఎగ్జిబిషన్ ఎంట్రీ ఫ్రీ నే అని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఖాజామోహిద్దీన్, కౌన్సిలర్ పిట్టా బాలాజీ, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఖాజీపేట పోలీస్ స్టేషన్‌లో మైదుకూరు డీఎస్పీ ఆకస్మిక తనిఖీ

**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ఖాజీపేట పోలీస్ స్టేషన్‌ను మైదుకూరు డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి, రికార్డులు, కేసు ఫైళ్లు, CD ఫైల్, స్టేషన్ డైరీ తదితర పత్రాలను పరిశీలించారు. కేసుల పురోగతిపై సీఐ వంశీధర్ నుంచి వివరాలు తెలుసుకొని, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించేలా



చర్యలు తీసుకోవాలని సూచించారు. సిబ్బంది విధి నిర్వహణ, హాజరు, స్టేషన్ మెయింటెనెన్స్‌పై సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండేలా స్టేషన్ వాతావరణం మరింత సక్రమంగా ఉండాలని పేర్కొన్నారు. మండలంలోని పల్లెప్రాంతాల్లో పహారా నిర్వహణను మరింత బలోపేతం చేయాలని, ప్రత్యేకించి మహిళలపై జరిగే నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. గ్రామాలలో రాత్రి పహారాలు, అవగాహన కార్యక్రమాలు కొనసాగించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. రాబోయే పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఏర్పడే ఉద్రిక్తతలు, విభేదాలపై ముందస్తు సమాచారం సేకరించి సంబంధిత అధికారులకు వెంటనే తెలియజేయాలని సూచించారు. శాంతి భద్రతల నిర్వహణలో ఎట్టి పరిస్థితులైనా నిర్లక్ష్యానికి తావివ్వొద్దని స్పష్టంచేశారు. ఖాజీపేట సిఐ వంశీధర్, పోలీస్ సిబ్బంది ప్రతాప్ రెడ్డి, గంగాధర్ ,శివ, శ్రీనివాసుల రెడ్డి, ఏఎస్ఐ నాగరాజు,రమణ పాల్గొన్నారు.



# విలేజ్ ఆర్టికల్చర్ అసిస్టెంట్ అరెస్ట్



**పులివెందుల మేజర్‌న్యూస్:** సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు సచివాలయ ఉద్యోగి విలేజ్ ఆర్టికల్చర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ని అరెస్ట్ చేసినట్లు పులివెందుల డిఎస్పి మురళి నాయక్ తెలిపారు శనివారం డిఎస్పీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకాలమ్మ గూడూరులోని సచివాలయంలో పింఛన్లకు సంబంధించిన డబ్బులతో పాటు రైతుల వద్ద నుంచి విత్తనాలు ఎరువులు కోసం వసూలు చేసిన డబ్బుతో పరారైన ప్రవీణ్ కుమార్ రెడ్డిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. పులివెందుల పట్టణంలోని కడప రోడ్డులో చందమామ డాబా ప్రాంతంలో సంచరిస్తూ ఉన్న ప్రవీణ్ కుమార్ రెడ్డిని అరెస్ట్ చేశామన్నారు పెన్షన్లకు సంబంధించిన ఆరు లక్షల 25 వేల రూపాయలను రైతుల నుంచి సబ్సిడీ విత్తనాలకు సంబంధించి డబ్బులను ఎరువులకు సంబంధించిన 20 ఏడు లక్షల డబ్బుతో పరారైనారు అన్నారు ప్రవీణ్ కుమార్ రెడ్డి దగ్గర నుంచి రికవరీ చేసిన లక్ష రూపాయలు డబ్బులను ప్రవీణ్ కుమార్ రెడ్డిని కోర్టుకు హాజరు పరుస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో డిఎస్పి మురళి నాయక్ సీఐ వెంకటరమణ. సింహాద్రిపురం ఎస్ఐ రవికుమార్ పాల్గొన్నారు

# ఆర్టీసీ బస్టాండ్‌ను అభివృద్ధి చేస్తాం : బద్వేల్ డిపో మేనేజర్ నిరంజన్

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ లో త్వరలో అభివృద్ధిపనులు మొదలుపెడుతున్నామని బద్వేలు ఆర్టీసీ డిపోమేనేజర్ నిరంజన్ తెలిపారు. శనివారం పోరుమామిళ్లఆర్టీసీబస్టాం డ్ ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లా డుతూ పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ కు ప్రతిరోజు వేలమంది ప్రయాణికులు వస్తున్నారని, వందకుపైగా సర్వీసులు తిరుగుతున్నా యన్నారు. ప్రయాణికులకు సరైన మరుగుదొడ్లు లేక ఇబ్బందులుపడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. వీలైనంత త్వరలో ఈ సమస్యను పరిష్కరిస్తామన్నారు. ద్విచక్ర వాహనాలను ఆర్టీసీ పార్కింగ్ లో నిలపాలని, బయట నిలిపితే వారి తగుచర్యలు తీసుకుంటామన్నారు. బస్సుల సర్వీసు సమాచారం కంట్రోలర్ మైక్ ద్వారా చెబుతారని, నోటీసుబోర్డు ఏర్పాటు చేయిస్తామన్నారు. ఆర్టీసీబస్టాండ్ లోకి బయటి ఆటోలు రానీయకుండా ఆపాలని, వచ్చిన వారిపై కేసులు పెట్టాలనిసూచించారు. పోలీసుల సహకారంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేయిస్తామన్నారు. శబరిమల కు బస్సులు బద్వేలు డిపోపరిధిలో ఇప్పటి వరకు శబరిమలకు బస్సులు నడపలేదని, ప్రస్తుతం శబరిమలకు నడుపుతున్నామని,అయ్యప్ప స్వాములు ఆర్టీసీ బస్సులు వినియోగించుకోవాలని కోరారు. కిలోమీటర్ కు 57రూపాయలతో ఒక్క రోజుకు వెయ్యి రూపాయలు అవుతుందన్నారు. 36 సీట్లు, ఉచితంగా మరో 7 సీట్లు ఇస్తామన్నారు. అరుణాచలం, శ్రీహరికోటకు ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నామన్నారు. ప్రతిఆదివారం సీతారాంపురం దగ్గరలోని నారాయణ స్వామి మఠం కు నడుతామన్నారు. దాతలు ముందుకు రావాలి బద్వేలు డిపో పరిధిలోని అన్ని బస్టాండ్‌లలో దాతల సహాయంతో మిరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేశామని, పోరుమామిళ్ల లో కూడా దాత లు ముందుకు రావాలని కోరారు. కంట్రోలర్ జమాల్ పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్‌లో జమాల్ బాషా తప్ప మరెవ్వరూలేరని డిపోఎ సేనేజర్



తెలిపారు. బద్వేలు, మైదుకూరు డిపోల బస్సులను కంట్రోల్ చేసే బాధ్యత జమాల్ బాషా కు తప్ప నాగరాజుకు ఎలాంటి హక్కులు లేవన్నారు. నాగరాజు కు బస్టాండ్‌కు రావద్దని చెప్పేందుకుపిలిచినా రాలేదన్నారు. నాగరాజు వస్తే కేసులు పెడతామని చెప్పారు. అతిక్రమించిన షాపులకుజరిమాన పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్లో ఏర్పాటు చేసిన షాపులకు ఇచ్చిన లైసెన్సుల మేరకు పెట్టుకోవాలని, నిబంధనలు అతిక్రమించి పెట్టిన షాపులకు జరిమానాలు విధించారు. డిఏంఇ శ్రీనివాస వర్మ, కంట్రోలర్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

ఆదివారం 16 నవంబర్ 2025

## ఖాజీపేట గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన



ఖాజీపేట మేజర్‌న్యూస్ : ఖాజీపేట మండల శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. గ్రంథాలయ అధికారి హరికృష్ణ ప్రదర్శనను ప్రారంభించారు. పాఠకులు, విశ్రాంత ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పుస్తకాలను వీక్షించారు.గ్రంథాలయంలో తెలుగు, ఆంగ్లం, ఉర్దూ, హిందీతో పాటు ఇతర భాషల కలిపి మొత్తం 7,848 పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని గ్రంథాలయ అధికారి హరికృష్ణ తెలిపారు. పాఠకులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రదర్శనలో బాలసాహిత్యం, కథల పుస్తకాలు, దేశ నాయకుల జీవిత చరిత్రలు, వ్యక్తిత్వ వికాస గ్రంథాలు, నవలలు, హిందీ, ఆంగ్ల పుస్తకాలు, నిఘంటువులు, భగవద్గీత, భారతరామాయణం, భాగవతం వంటి ఆధ్యాత్మిక గ్రంథాలు, వంటల పుస్తకాలు, జోక్స్, కంప్యూటర్ పుస్తకాలు తదితర విభాగాలు ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.ఎల్. సుబ్బారెడ్డి, బీడీసీ నిర్వాహకులు వి. శివశంకర్, పి. వెంకటరవి పాల్గొన్నారు.

## కడప ఎంపీతో సుధీర్ రెడ్డి భేటీ



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డితో జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి శనివారం హైదరాబాదులో భేటీ అయ్యారు. గత కొన్ని రోజులుగా పార్టీ కార్యక్రమాలకు డాక్టర్ సుధీర్ రెడ్డి దూరంగా ఉంటూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో రకరకాల వదంతులు వ్యాపిస్తున్న నేపథ్యంలో డాక్టర్ సుధీర్ రెడ్డి ఎంపీతో భేటీ కావడం ప్రాముఖ్యతను సంతరించుకుంది. జమ్మలమడుగు నియోజకవర్గంలోని ఆరు మండలాలను రెండు విభాగాలుగా చేసి మూడు మండలాలను డాక్టర్ సుధీర్ రెడ్డికి మరో మూడు మండలాలను ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డికి అప్పగించిన విషయం విధితమే. ఒకవైపు రామసుబ్బారెడ్డి తమకు పార్టీ అప్పగించిన మేరకు ఆ మూడు మండలాలలో పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగిస్తున్న తీరు అందరికీ తెలిసిందే. అయితే డాక్టర్ సుధీర్ రెడ్డి తాజాగా ముగిసిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి దూరంగా ఉండడంతో ఎర్రగుంట్ల, ముద్దనూరు, కొండాపురం మండలాలలో ఈ కార్యక్రమం కొనసాగలేదు. దీంతో సుధీర్ రెడ్డి రాజకీయాలకు దూరం అవుతున్నారన్న ప్రచారం ఊపు అందుకుంది. ఇలాంటి నేపథ్యంలో తాజాగా హైదరాబాదులో వైయస్ అవినాష్ రెడ్డి తో సుధీర్ రెడ్డి చర్చించి భవిష్యత్తు కార్యాచరణ పై సుదీర్ఘంగా చర్చలు కొనసాగించినట్లు సమాచారం. ఇకపై పార్టీ కార్యక్రమాల అమలకు కృషి చేయనున్నట్లు సుధీర్ రెడ్డి అనుచరులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన జడ్పీ సీఈవో ఓబులమ్మ

### త్రాగునీటి సమస్య రాకుండా చూడాలి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా పరిషత్ సీఈవో ఓబులమ్మ శనివారం మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈఓ ఓబులమ్మ సిబ్బంది హాజరు, పనులు చేసిన రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న పనుల తీరు,శానిటేషన్, త్రాగునీటి సరఫరా, గురించి ఎంపీడీవో సుబ్బారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. వచ్చేది వేసవికాలం కావున మండలంలో ఎక్కడ త్రాగునీటి సమస్య ఉండకూడదని, మండలంలోని నీళ్ల ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బారెడ్డి , డిప్యూటీ ఎంపీడీవో హరికృష్ణ, పరిపాలనాధికారి గోసుల వీరారెడ్డి , ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలి : పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెల్లూరు శంకర్ డిమాండ్




**పులివెందుల మేజర్‌న్యూస్:** పబ్లిక్, ప్రవేట్, పార్ట్నర్షిప్ పేరుతో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని, పిపిపి విధానంతో బడుగు, బలహీన, వర్గాల పేద వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయొద్దని ఎన్డీఏ కూటమి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, శనివారం నాడు పులివెందుల పట్టణంలోని స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ చిన్నయ్య గారికి ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం(పిఆర్ఎస్ వైఎఫ్) ఆధ్వర్యంలో వినతి పత్రం అందచెయ్యటం జరిగింది. ఈ సందర్భంగా పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి పులివెందుల,మార్కాపురం ఆదోని, మదనపల్లి, నర్సీపట్నం, అమలాపురం, పాలకొల్లు, బాపట్ల, పెనుగొండ, పార్వతీపురం, 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ఎన్డీఏ ప్రభుత్వం పిపిపి పేరుతో ప్రైవేటికరణ చేసి రాష్ట్రంలోని బడా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే కుట్రలో భాగంగా వైద్య విద్యను నిర్వీర్యం చేస్తూ, జీవో నెంబర్ 590 తీసుకొచ్చి బడుగు,బలహీన పేద వర్గాలకు చెందిన విద్యార్థులకు వైద్య విద్య దూరం చేస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుండి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజి పద్దు కింద, కేంద్ర ప్రాయోజిత పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం నిధులు సాధించకుండా, రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉందని నెపంతో పిపిపి విధానంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి 10 మెడికల్ కళాశాలలను పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని మాయ మాటలు చెబుతూ, వైద్య విద్యను కార్పొరేట్ కబంద హస్తాలకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.దీని ద్వారా ప్రజా ఆరోగ్యం కూడా అస్తవ్యస్తంగా మారుతుందని వారు విచారణ వ్యక్తం చేశారు.పిపిపి విధానంతో 10 మెడికల్ కళాశాలలను పూర్తి చేస్తే వైద్య విద్య బడుగు బలహీన పేద వర్గాలకు చెందిన విద్యార్థులకు అందని ద్రాక్షాల మారుతుందని, అంగట్లో సరుకు లాగా వైద్య విద్య మారే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా ఎన్డీఏ రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి జీవో నెంబర్ 590 ను రద్దు చేసి, ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆలోచనను ఉపసంహరించుకోని, పూర్తిస్థాయిలో ప్రభుత్వ విధానంలో మెడికల్ కళాశాలల నిర్మాణాలను పూర్తి చేసి, కొనసాగించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని యెడల ఆందోళనలను తీవ్రస్థాయిలోకి తీసుకెళ్తామన్నారు...ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్రబాబు, పులివెందుల పిఆర్ఎస్ వైఎఫ్ పట్టణ నాయకులు ఠాగూర్ నాయక్, అఖిల్,మహమ్మద్ సమీర్, వంశీ,సమెనాయక్ పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేద్దాం

### గ్రామ పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డి




**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేద్దామని స్థానిక పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం పట్ల అవగాహన కలిగి ఉండాలని, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని, దీనికి అణుగుణంగా శ్రమించాలని కోరారు. అలాగే వ్యక్తిగత, సామాజిక శుభ్రత ఆరోగ్యానికి మంచిదని వీటిపై శ్రద్ధ వహిస్తూ తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అలాగే స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తామని విధ్యార్థినిలతో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే జిల్లా పంచాయతీ అధికారిణి గండికోట రాజ్యలక్ష్మి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అనంతరం తదితర కార్యక్రమాలపై ఆరాతీసారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కుళాయమ్మ, డిప్యూటీ ఎంపిడిఓ రామ్మోహన్ రెడ్డి, డిఎల్పిఓ అమర్నాథరెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యూకేటర్ షఫిఉన్నిషా, ఇంచార్జీ హెచ్ఎం శ్రీనివాసులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమాన్ని సందర్శించిన న్యాయమూర్తి



ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని తిప్పులూరు గ్రామంలో ఉన్న ఎద్దుల పెద్ద శేషమ్మ అనాధాశ్రమాన్ని కమలాపురం లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్, జూనియర్ సివిల్ న్యాయమూర్తి ఎస్. మధుసూదన్ రావు శనివారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. వృద్ధాశ్రమంలో ఉన్న వారితో కొద్దిసేపు చర్చించి వృద్ధుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి పరిస్థితులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆశ్రమ నిర్వాహకులను అభినందించడంతో పాటు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమలాపురం బార్ ప్రెసిడెంట్ బి. పుష్ప రాజు, న్యాయవాది ఉదయ్ కిరణ్ తోపాటు ఎర్రగుంట్ల అర్బన్ ఏ ఎస్ ఐ జాకీర్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

## నష్టపోయిన రైతుల కోసం 15 లక్షలు సొంత నిధులు ఇచ్చిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి

**సింహాద్రిపురం మేజర్‌న్యూస్:** అంకాలమ్మ గూడూరు సచివాలయంలో పనిచేసే హార్టికల్చర్ ఉద్యోగి ప్రవీణ్ కుమార్ రెడ్డి పెన్షన్లకు సంబంధించి 6,25000 వేల రూపాయలు రైతుల నుంచి సబ్సిడీ విత్తనాలు సంబంధించి 10,74,720 రూపాయలు ఎరువులకు సంబంధించి 7,27835 వేల రూపాయలు డబ్బుతో పరారీ అయిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బిటెక్ రవి అంకాలమ్మ గుడురు సచివాలయ ప్రాంగణంలో వ్యవసాయ అధికారులు, RDO,పోలీసు సిబ్బందితో కలిసి రైతులకు న్యాయం చేసేందుకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ఆ డబ్బులను రెవిన్యూ యాక్ట్ ప్రకారం వసూలు చేయాలంటే సమయం పడుతుంది కాబట్టే రైతులు నష్టపోకుండా రైతులకు తక్షణ పరిహారం క్రింద 15 లక్షల రూపాయలను బిటెక్ రవి తన సొంత నిధులను ఇవ్వడం జరిగింది. ఎంపీ అవినాష్ రెడ్డి రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాల్సింది పోయి రాజకీయ లబ్ది కోసం ధర్నాల పెరుతో డ్రామాలు అడుతున్నాడు గతంలో వైసీపీ ప్రభుత్వం హయాంలో తప్పులు జరిగినప్పుడు నువ్వు ఏమి చేస్తున్నావ్ జగనన్న ఇల్లులు ఇస్తామని చెప్పి మున్సిపాలిటీలో 35 వేలు డబ్బులు వసూలు చేశారు మరి ఆ వసూలు చేసిన సొమ్మును రికవరీ చెయ్యి ఆ సొమ్మును రికవరీ చేయనందుకు ని ఇంటి దగ్గరకు వచ్చి ధర్నా చేయాలానా చెప్పు అవినాష్ రెడ్డి మీ వైసీపీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి చెందిన రాక్రిట్ సంస్థ ఒక్క ఇల్లు కట్టలేదు.గతంలో మీ వైసీపీ ప్రభుత్వంలో నంది పైపులు ఇస్తామని చెప్పి నంది పైపులు రైతులకు ఇవ్వకుండా రైతుల నుంచి 42 కోట్లు డబ్బులు వసూలు చేశారు మరి మీ ప్రభుత్వంలో ఆ నష్టపోయిన రైతులకు ఎందుకు డబ్బులు రికవరీ చేయలేదు అప్పుడు ఏమీ గాడిదలు కాస్తున్నవా అవినాష్ రెడ్డి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు అవినాష్ రెడ్డి అన్నారు కార్యక్రమంలో పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి అంకాలమ్మ గూడూరు రైతులు పాల్గొన్నారు.



## నాయకత్వ నైపుణ్యాలను పెంచుకోవాలి

### ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** విధ్యార్థులు నాయకత్వ నైపుణ్యాలను పెంచుకోవాలని, అకాడమిక్ పరిజ్ఞానం, నాయకత్వ లక్షణాలతో ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉన్నతస్థాయికీ ఎదగాలని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా అన్నారు. శనివారం బెంగళూరు గీతం విశ్వవిద్యాలయం సౌజన్యంతో ట్రిపుల్ ఐటీ ఉన్నత విద్యా, పోటి పరిక్షల విభాగం అధికారి డా.కోనప్ప ఆధ్వర్యంలో మనలోని నాయకుడిని వెలికితీయడం, మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ మీకు విశ్వాసం అలాగే నాయకత్వం వహించేందుకు ఎలా శక్తినిస్తుందనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య వక్తలుగా డా.రామ్ కుమార్, డా.విష్ణు లక్ష్మణ్ హాజరై విధ్యార్థులకు వ్యూహాత్మక ఆలోచన, సమర్థవంతమైన నిర్ణయాల నైపుణ్యత, నాయకత్వ విశ్వాసం అభివృద్ధి, క్రియాశీలక వ్యాపార ప్రపంచానికి విజనరీ నాయకత్వ నైపుణ్యాల అవసరం తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏఓ డా.రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, మేనేజ్మెంట్ అధికారులు డా.కళ్యాణ్ చక్రవర్తి, విజయ్, గీతం విశ్వవిద్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గండి క్షేత్రంలో రామ్ దిన్ అన్నదానం

### 6000 మందికి అన్నదానం చేసిన రామ్ దిన్
### ఉత్తర ప్రదేశ్ వాసి రామ్ దిన్‌కి ప్రశంసలు



**పులివెందుల మేజర్‌న్యూస్:** కార్తీక మాసం చివరి వారం సందర్భంగా గండి క్షేత్రంలో ఉత్తరప్రదేశ్ వాసి అయిన రామ్ దిన్ శనివారం అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రామ్ దిన్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోనీ భారీఘాట్ బస్తీ వాసి మరియు రామభక్తుడు. ఏటా కార్తీకమాసంలో గండి దేవస్థానంలో వేలాది మందికి అన్నదానం చేయడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో శనివారం గండి క్షేత్రంలో 6000 మందికి అన్నదానం గావించారు. పలు రకాల ప్రతి పోయినసారి 5000 పెట్టినావా ఈసారి 6000 పాయసము.అన్నం, కూరలు, వడ, బజ్జీలు తదితర వాటిని భక్తులకు వడ్డించారు. ఉదయం 10గంటలకు ప్రారంభించి రాత్రి 8గం టల వరకు అడిగడిగి మరీ అన్నదానం చేశారు. ఈయన దాతృత్వం ఇంతా అంతా కాదు. ప్రతి భక్తుడూ అన్నదాత సుఖీభవ అంటూ దీవించారు. ఏటా శనివారం దాదా పు రూ.2లక్షలకు పైబడి ఖర్చు అవుతుందని చెప్పారు. కార్యక్రమంలో గండి ఈఓ వెంకటసుబ్బయ్య, మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి, రామ్ దిన్ బంధువులు, రాజ నరసింహారెడ్డి.. త్రివేణి. పద్మావతి. పూర్విక. గ్రీష్మంత్ రాజ, రామ్ దిన్ బృందం మిత్రులు, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

## లింగాలలో కార్తీకమాసం సందర్భంగా శివపార్వతుల కల్యాణం



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని దిగువ లింగాల గ్రామంలో కోదండ రామాలయంలో కార్తీకమాసం సందర్భంగా శివపార్వతుల కల్యాణం గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా శివపార్వతులకు కళ్యాణం మహోత్సవం నిర్వహించినట్టు గ్రామస్తులు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింగాల గ్రామస్తులు మహిళలు పిల్లలు పెద్దలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మందుబాబుల అడ్డాగా బద్వేల్ మార్కెట్ యార్డ్

### పర్యవేక్షణ లోపంతో మందుబాబుల ఆగడాలు



**బద్వేల్, మేజర్‌న్యూస్:** మందుబాబుల అడ్డాగా బద్వేల్ మార్కెట్ యార్డ్ సిబ్బంది పర్యవేక్షణ లోపంతో రాత్రి పగలు మందుబాబుల ఆగడాలు మితిమీరు పోయాయి అంతే కాకుండా చీకటి పడిందంటే మార్కెట్ యాడ్ నిండా మందు బాబులే మద్యం సేవిస్తూ ఘర్షణలు పడి పోలీస్ స్టేషన్ వరకు వెళ్లిన ఘటనలు కోకొల్లోలు ఉన్నప్పటికీ పోలీసులు తనిఖీలు చేయకపోవడంతో నిత్యం మద్యం బాబులతో మార్కెట్ యార్డ్ మందు బాబులతో కలకలలాడుతూ ఉంటుంది. వివరాల్లోకి వెళితే కోట్లాది రూపాయలు వేచించి రైతులు కష్టపడిన పంటలను అమ్ముకునేందుకు వీలుగా బద్వేల్ పట్టణంలో మార్కెట్ యార్డును నిర్మిస్తే ప్రస్తుతం రైతుల వినియోగం కన్నా ఆ నిర్మాణాలు ప్రస్తుతం మందు బాబులకి అడ్డాగా మారింది. ప్రతిరోజూ పట్టపగలు గుంపులుగా చేరి అక్కడే మద్యం సేవిస్తున్నారు. ఖాళీ బ్రాందీ బాటిల్స్, వాటర్ ప్యాకెట్లు, నీళ్ల బాటిళ్లు మార్కెట్ యార్డ్‌లో ఎక్కడ చూసినా కనిపిస్తున్నాయి సిబ్బంది మాత్రం తమకేమీ పట్టనట్టుగా వ్యవహరించడంతో మద్యం సేవించిన మందుబాబులు కాళీబాటలను మద్యం మత్తులో బట్టలను విసిరి వేయడంతో అవి పగిలి ఆ మార్గాన కాలినడకన నడిచే పాదాచారులకు గాయాలవడం అక్కడే చెత్తాచెదారాలను ఆ ప్రదేశంలో విడిచి వెళ్ళడంతో. జంతువులు అధిక సంఖ్యలో సంచరించడం మార్నింగ్ వాక్ చేస్తున్న పాదాచారులు ఈ దృశ్యాలు చూసి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వ్యాపార కార్యకలాపాలు నడవాల్సిన ప్రదేశం చెత్త, మద్యం సీసాలతో ఉండడంతో మార్కెట్ యార్డ్ వ్యాపారానికి కట్టిందా, లేక మందుబాబులకు అడ్డాగా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ పరిస్థితిని గమనించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఇప్పటికైనా, సంబంధిత పోలీసులు, మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి మందుబాబులను మార్కెట్ యార్డ్‌లో తాగకుండా అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బందితో మార్కెట్ యార్డులో ఉన్న కాళీ బాటలను చెత్తాచెదారాలను తొలగించాలని బద్వేల్ పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై డ్రోన్ కెమెరాలతో నిఘా

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు జిల్లా ఎస్పీ



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** గంజాయి, అసాంఘిక కార్యకలాపాల, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలకు పోలీస్ అధికారులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కడప నగరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యాధునిక డ్రోన్ కెమెరాల సాయంతో నిఘా ఉంచేలా చర్యలు చేపట్టారు. కడప వన్ టౌన్ సి.ఐ చిన్న పెద్దయ్య ఆధ్వర్యంలో ఎస్.ఐ అమర్ నాథ్ రెడ్డి స్పెషల్ పార్టీ సిబ్బంది తో కలిసి ఆయా ప్రాంతాలను జల్లెడ పట్టారు. అనుమానస్పదంగా సంచరించే వారిపై నిఘా ఉంచడం తో పాటు గంజాయి ని సేవించే వారిని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని గుర్తించేందుకు విస్తృత చర్యలు చేపట్టారు. శనివారం నగరంలోని బుగ్గవంక పరివాహక ప్రాంతం, గుర్రాల గడ్డ, పాత బస్సు స్టాండ్ వెనక ప్రాంతం, పరిసరాలలో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానాస్పదంగా సంచరించే వారిని గుర్తించే చర్యలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తులను క్షుణ్ణంగా విచారిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ పార్టీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కెబుల్ వైర్ దొంగలను పట్టుకున్న ఎస్ఐ అనిల్ కుమార్

**లింగాల,మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని పలు గ్రామాలలో మోటర్ కేబుల్ వైర్ దొంగలిస్తున్న దొంగలను వెట్టికెలకు లింగాల ఎస్సై అనిల్ కుమార్ వారిని పట్టుకున్నారు. ఎస్ ఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ శుక్రవారం రాత్రి బీట్ మీద తిరుగుతూ పార్నపల్లి,కోమనూతల మధ్యలో కేబుల్ దొంగలిస్తుండగా వారిని అదుపులోకి తీసుకున్నట్టు ఆయన తెలిపారు. వారి వద్ద ఉన్న కారును మరియు కేబుల్ వైరును స్వాధీనం చేసుకొని వారిని స్టేషన్కు తరలించినట్టు వారిపై కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. వారిది బెంగళూరుకు చెందిన వారిని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగాగా భావనారాయణ స్వామి బిందెసేవ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పద్మశాలీయుల కులదైవం శ్రీ భావనారాయణ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు భద్రావతి దేవి సమేత శ్రీ భావనారాయణ స్వామి వారి బిందెసేవ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్థానిక శ్రీరామనగర్, రామేశ్వరంలో వున్న శ్రీ భద్రావతి దేవి సమేత భావనాఋషి స్వామి వారి ఆలయంలో ఆలయ మూలవిరాట్టులకు విశేష గోక్షీర, పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా దీక్షాదారులైన స్వామిలతో ఆలయ అర్చకులు హోమాలు నిర్వహించారు. అనంతరం ఆలయాల నుండి చెన్నకేశవ స్వామి ఆలయం, అగస్తేశ్వరాలయానికి దీక్షాదారులైన స్వాములతో మేళ తాళాలు, జానపద నృత్యాల మధ్య చేరుకొని అక్కడ నుండి స్వామి, అమ్మవారి మూర్తులతో కూడిన బిందెసేవ మహోత్సవాన్ని తీసుకుని ఆలయ పుర వీధుల గుండా గ్రామోత్సవంగా తిరిగి ఆలయానికి వచ్చారు. సాయంత్రం ఆలయ సమీపంలో గ్రామోత్సవం నిర్వహించారు. కాగా నేడు లోకకళ్యాణార్థం స్వామి, అమ్మవారి కళ్యాణం నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

గత 19 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న
నేటి దినపత్రిక సూర్యకు
విలేకరులు కావలెను.
కడప జిల్లా : జమ్మలమడుగు,
బ్రహ్మంగారి మఠం, పెద్దముడియం, మైలవరం,
వి.ఎన్.పల్లి, గోపవరం
సంప్రదించాల్సిన నెంబర్లు :
9985763242, 8885763242,

# 18న మెప్మా ఆఫీస్ నందు ఆందోళన

## లక్షలు కాజేసిన సిఆర్‌పిల పై చర్యలు తీసుకోవాలి




కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : శనివారం ఆర్ సి పి కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో రాయలసీమ మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు తస్లీమ్, లక్ష్మీదేవి మాట్లాడుతూ, ప్రభుత్వం నుండి వచ్చేటువంటి సంక్షేమ పథకాలను, ప్రయోజనాలను డ్వాక్రా గ్రూప్ సభ్యులకు వివరించటానికి, మహిళలను ఆర్థిక అభివృద్ధి చెందేవారిగా చూడాలని నియమించిన సిఆర్పిలు, గ్రూపు సభ్యుల పాలిట రాబందులుగా మారారని, అమాయకులైన సభ్యులను మోసం చేస్తూ లక్షల రూపాయలను ఘటిస్తున్నారని, ఈ విషయాన్ని ఈనెల 4వ తేదీన, గత నెలలో జిల్లా కలెక్టర్ వారికి తెలియజేశామని వారు పిడికి ఈ సమస్యను బదిలీ చేశారని, గౌస్ నగర్ గంజికుంట కాలనీకి చెందిన హాజీ వలి అనే గ్రూప్ పర్యవేక్షిస్తున్న సిఆర్పి లను విచారణ చేయడంలో జాప్యం జరుగుతుందని త్వరగా ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. గ్రూప్ సభ్యుల నుంచి ఆరు లక్షలకు పైగా సిఆర్పి లు తినడమే కాకుండా, ఇంకా వారి కొంత మొత్తాన్ని తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, దానికోసం వారిని బెదిరించడం, వారిపై పెత్తనాలు చేస్తున్నారని దీనిని ఏమాత్రం రాయలసీమ మహిళా సంఘం సహించమని వారు తెలిపారు. అక్రమాలకు పాల్పడిన సిఆర్పి లు వరాలు, శ్రీదేవి లను ఉద్యోగాల నుండి తొలగించి, వారిపై కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారిని జైలుకు పంపాలని వారి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో షాహినా, షబానా పాల్గొన్నారు

# యోక్షిత్ క్లినిక్"ను ప్రారంభించిన ఆదిత్య రెడ్డి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** హైదరాబాద్ పట్టణంలో యోక్షిత్ క్లినిక్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి అట్లూరు మండలం ఇరగం రెడ్డి భాస్కర్ రెడ్డి బామ్మర్ది రాజుల వెంకటసుబ్బారెడ్డి ఆహ్వానం మేరకు, ముఖ్య అతిథులుగా బద్వేలు నియోజకవర్గం యువ నాయకుడు మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి , నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సారెడ్డి (కువైట్) గంటా రమణారెడ్డి పాల్గొన్నారు.

# ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై అవగాహన

## అంగళ్ల వద్ద పార్కింగ్ నియమాలు పాటించాలి

## ప్రజలకు ఎస్సై పెద్ద ఓబన్న సూచన



వల్లూరు మేజర్‌న్యూస్ : మండలంలోని గణేష్‌పురం బస్టాండ్ ప్రాంతంలో అంగళ్ల వద్ద అస్తవ్యస్తంగా పార్క్ చేస్తున్న ద్విచక్ర వాహనాలను క్రమబద్ధీకరించేందుకు శుక్రవారం సాయంత్రం వల్లూరు ఎస్సై పెద్ద ఓబన్న పరిశీలించారు, కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ప్రజలకు, అంగడి యజమానులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు, అంగళ్ల వద్దకు వచ్చే ప్రతి ఒక్కరికీ వాహనాలను లోపల నిర్ణీత ప్రదేశంలోనే పెట్టేలా చూడాలని, రహదారిపై ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు, ప్రతి ఒక్కరు ప్రతిరోజు నిబంధనలు పాటించడం వల్ల ప్రమాదాలు తగ్గి, ట్రాఫిక్ సాఫీగా సాగుతుందని పేర్కొన్నారు,

# కూటమి వేధింపులు తారస్థాయికి చేరడంతోనే వైయస్సార్ సిపి శ్రేణుల్లో కసి, పట్టుదల

**మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు చెప్పినట్లు పాలకపక్షం ఎగిరిపోవడం ఖాయం**

**వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారానికి దూరం కాక తప్పదు**

**మాజీమంత్రి యనమల వ్యాఖ్యలపై కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలి**

**వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం, బద్వేలు పరిశీలకుడు రెడ్యం సవాల్**

కడప మేజర్ న్యూస్ : నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వైయస్ఆర్సీపీ శ్రేణులు, నేతలపై కనీసం సంబంధం లేకుండా అక్రమ కేసులు పెట్టడం, కక్ష సాధించడం, దాడులు, వేధింపులు, హత్యలు చేయడంతో విసిగి, వేసారి మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ అగ్ర నేత యనవల రామకృష్ణుడు చెప్పినట్లు వైఎస్ఆర్సిపి శ్రేణులు, నేతల్లో కసినే కాదు పట్టుదల పెరిగిందని, తెగింపు తారస్థాయికి చేరడంతో చావో, రేవో గా భావించి వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమంలో గ్రామ గ్రామాలే తరలి రావడంతో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడిందని ఇది ఉద్యమ చరిత్రలో నభూతో, నభవిష్యత్ అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం, బద్వేలు నియోజకవర్గాల రాష్ట్ర పరిశీలకుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి విశ్లేషించారు. కడప నగరంలోని వైఎస్ఆర్సిపి జిల్లా కార్యాలయంలో శనివారం రెడ్య%శీ% విలేకరులతో మాట్లాడుతూ మాజీమంత్రి యనమల రామకృష్ణుడు వ్యాఖ్యలు నూరు శాతం వాస్తవమని ప్రతిపక్షంది ఏముంది ఊదితే ఎగిరిపోతుంది అనుకుంటే పొరపాటని వాళ్లు ఎగిరిపోవడం కాదు పాలకపక్షం మనమే ఎగిరిపోతాం అనే విషయం గుర్తుంచుకోవాలని మాట్లాడిన మాజీమంత్రి యనమల వ్యాఖ్యలపై నారా చంద్రబాబు నాయుడు, కూటమినేతలు సమాధానం చెప్పాలని ఆయన సవాల్ విసిరారు.




యనమల రాజకీయాల్లో చురుకైన, తెలివైన, అనుభవజ్ఞుడైన నాయకుడని అలాంటి వ్యక్తి వైఎస్ఆర్సిపి కాదు... కూటమి ప్రభుత్వమే ఎగిరిపోతుందన్నారు అంటే కూటమి ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఏ స్థాయిలో ఉందో రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి అధికారానికి దూరం కాక తప్పదని... వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ వైయస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కాక తప్పదని యనమల వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయని ఆయన విశ్లేషించారు. విశాఖను వై.ఎస్. జగన్ పారిశ్రామికంగా అత్యున్నత స్థాయికి అభివృద్ధి చేశారన్నారు. కానీ... వైజాగ్ ఫెస్ట్ -2025 లో రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు భార్య భర్తలు రెండు పెగ్గులేసుకునే కల్చర్ తో, క్యాసినో, పబ్ కల్చర్ తో విశాఖ అభివృద్ధి చెందుతుందని మాట్లాడడం కూటమి ప్రభుత్వ నీచ సంస్కృతికి అద్దం పడుతుందన్నారు. మాట తప్పడం -మడమ తిప్పడం కూటమి సర్కార్ సంస్కృతి అయితే చెప్పిన మాటకు కట్టుబడడం అభివృద్ధిలో దూసుకుపోవడం వై.ఎస్. జగన్ సంస్కృతి అని రెడ్యం విశదీకరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి బి సి సెల్ జిల్లా కార్యదర్శి కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్ పాల్గొన్నారు.

# దోబీ ఘాట్‌కు మోటర్ సప్లై చేసిన అధికారులు

## మున్సిపల్ కమిషనర్, బ్రాహ్మణపల్లి కౌన్సిలర్‌కు ధన్యవాదాలు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని రజక సోదరులకు ధోపి ఘాట్ దగ్గర మోటర్ కాలిపై రజక సోదరులు చాలా ఇబ్బందులు గురువుతున్నామని తెలపడం జరిగినది మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి రజక సోదరులకు 7.5 హెచ్పి మోటర్లు మరియు పంపు మరియు పైపులు మరియు స్టాటరు అన్నియు కొత్తవి కావాలని అడగడం జరిగింది అడిగిన వెంటనే కమిషన్ కలెక్టర్ తో మాట్లాడి కొత్త మోటర్ పైపులు స్టార్ట్ ఇవ్వడం జరిగింది . రజక సోదరులు మరియు మునిసిపల్ సిబ్బంది కలిసి మోటరు బిగించడం జరిగింది. ఈ సందర్భంగా రజక సోదరులు మాట్లాడుతూ అడిగిన వెంటనే మోటారు పైపులు మంజూరు చేసిన మున్సిపల్ కమిషనర్ మరియు డిఈ మరియు ఏఈ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలపడం అయినది.. ముఖ్యంగా ఒక కౌన్సిలర్ గా నా పదవి కాలంలో ఎటువంటి అడ్డంకులు లేకుండా మా గ్రామానికి అడిగిన వెంటనే ఒక మంచి పని జరిగినందుకు చాలా సంతోషంగా ఉంది. నా గ్రామ ప్రజల కోసం ఎన్నో అడగడం జరిగింది కానీ ఎన్నో రాజకీయ అడ్డంకుల వల్ల నేను అనుకున్న ఏ పని చేయలేకపోయాను కానీ అడిగిన వెంటనే మంజూరు చేసిన కమిషనర్ కి నా తరపున నా రజక సోదరులు తరఫున గ్రామ ప్రజల తరఫున మున్సిపల్ కమిషనర్ మరియు డిఈ మరియు ఏఈ కి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను బ్రాహ్మణపల్లి కౌన్సిలర్ మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# మహిళల భద్రతపై అవగాహన



కలసపాడు మేజర్ న్యూస్ మహిళల పట్ల భద్రత కలిగి ఉండాలని కలసపాడు ఎస్సైఎల్ తిమోతి తెలిపారు శనివారం మండలంలోని చెన్నారెడ్డి పల్లె గ్రామంలో జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కలసపాడు ఎస్ఐ ఎల్ తిమోతి మహిళలకు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఏ చిన్న సమస్య వచ్చినా శక్తియాపు, డైల్ 112 ఉపయోగించి వాటి సేవలద్వారా సమస్యను పరిష్కరిస్తామని పోలీసులు 24 గంటలు అందుబాటులో ఉంటారని పై విషయాలపై అవగాహన కార్యక్రమం చేయడం జరిగింది. శక్తి యాప్ ద్వారా మేమే అతి తక్కువ సమయంలో వాళ్ళ సమస్యను వారి ఇంటి దగ్గరికి వెళ్లి పరిష్కరిస్తామని మహిళలకు భరోసా ఇచ్చారు. అమ్మాయిలు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని వాటిలో మోసపూరిత మెసేజ్లు నమ్మి మోసపోవద్దన్నారు. ఎవరైనా ఆకతాయిలు వేధింపులు గురి చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అంతేకాకుండా ఎవరైనా కొత్త వ్యక్తులు గ్రామంలో వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలియ చేయడం జరిగింది. మండలంలో వారానికి రెండు రోజులు మహిళల భద్రత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎటువంటి సంఘటనలు జరిగిన కలసపాడు పోలీసు వారికి తెలియజేయవలసిందిగా తెలిపారు.

# ఘనంగా తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



వేంపల్లె మేజర్ న్యూస్: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి 64వ పుట్టినరోజును శనివారం వేంపల్లెలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ మానవజన్మ ఎంతో ఉత్కృష్టమైనదని, రవీంద్రనాథ్ రెడ్డి 63 సంవత్సరాలు పూర్తి చేసుకుని మంచివాడుగా పేరు తెచ్చుకున్నాడని అన్నారు. రాబోవు సంవత్సరాలలో కూడా పదిమందికి మంచి చేసి శభాష్ రవీంద్రనాథ్ రెడ్డి అనిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, బండారు వెంకటేశు, బద్రీనాథ్, నాగరాజు, రమణ, వినయ్, చెన్నకేశవ పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణకు ఆర్డీవోకు వినతి



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందులలోని ముద్దనూరు రోడ్డు నుంచి నాక్ బిల్డింగ్ వెళ్లే రహదారిలో క్రాస్ రోడ్డు వేస్తున్నట్లు సంబంధిత రెవెన్యూ అధికారులు సర్వే చేయడం జరిగింది. రోడ్డు అలా వేయడం వల్ల ఆ ప్రాంతంలో ఉన్న స్థలాల వారు చాలా నష్టపోవడం జరుగుతుంది అన్నారు ఈ ప్రాంతంలో చాలామంది పేద ప్రజలు ఉన్నారు అందువల్ల క్రాస్ రోడ్డు అలా గౌరీ టెక్స్టైల్స్ ప్రాంతంలో వెళ్లకుండా ఉన్న రోడ్డు వేసుకొని వెళ్లే విధంగా చూడాలని ఆ ప్రాంత ప్రజలు శనివారం సాయంత్రం ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ చిన్న పెద్దయ్యకు వినతిపత్రం సమర్పించారు గౌరీ టెక్స్టైల్స్ ప్రాంతంలో క్రాస్ రోడ్డు వేయడం వల్ల ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అందువల్ల అధికారులు రోడ్డును అలా వేయకుండా ఉన్న రోడ్డు వేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రాంబాబు హనుమంతు షరీఫ్ గంగాధర్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతే స్వర్ణాంధ్ర లక్ష్యం

### సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలి.

### వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశానుసారం శనివారం పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్రకో ఆర్డినేటర్ డాక్టర్ బొవిల్ల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో, వైస్ ప్రిన్సిపాల్ యస్.ప్రకాష్‌రావు అధ్యక్షతన డిగ్రీ కళాశాలలో "వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రత"పై అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ హెచ్ ఈ ఓ శ్రీమతి సరస్వతి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు తాము ఉన్న ప్రదేశాలను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకుంటూ గ్రామాలలో మురుగునీరు లేకుండా చూసుకోవాలని, అలాగే వ్యర్థ పదార్థాలు ఉన్నచోట బ్లీచింగ్ పౌడర్ ఉపయోగించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.సమావేశ అనంతరం విధ్యార్థులు కళాశాలలో ప్రాంగణంలో ఉన్న వ్యర్థాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ సులోచన, శ్రీధర మూర్తి, శ్రీనివాసులు, పర్వీన్, నగేష్,ఈశ్వరయ్య ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప స్వామి అంబులం పూజ



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణంలోని నారాయణ కాలేజ్ వెనుక మైత్రి లేఔట్ నందు కూరగాయల మార్కెట్ సమీపంలో ఉన్న శ్రీపతి చిన్న బాలుడు రామమునమ్మ దంపతుల కుమారుడు శ్రీపతి చక్రవర్తి నివాసంలో అయ్యప్ప స్వామి అంబులపూజ కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. గురు స్వాములు వెంకటరామరెడ్డి టైలర్ శివారెడ్డిల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి అంబుల పూజ కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు వేలాదిమంది గా తరలివచ్చారు. శ్రీపతి చక్రవర్తి నివాసంలో అయ్యప్ప అంబులం పూజ లో గురు స్వాములు అభిషేకాలు అర్చనలు నిర్వహించారు హరిహరపుత్ర అయ్యప్ప శరణు ఘోష ప్రియుడే అయ్యప్ప పార్వతీపుత్ర అయ్యప్ప అంటూ స్వామివారి శరణాలతో అయ్యప్ప స్వామి అంబులం పూజ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేలాది మంది అయ్యప్ప భక్తులు కార్తీక్ కూడా ఈ అంబులం పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప భక్తులకు విందు ఏర్పాటు చేశారు.

## ఏబిసిడబ్ల్యూఓ జ్యోతి, కృష్ణయ్యల అవినీతి అక్రమాలపై జరిగిన విచారణ చేసి సస్పెండ్ చేయాలి

### ఏఐఎస్బిపిఎస్‌యు విద్యార్థి సంఘాల డిమాండ్




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని ఆర్ ఎస్ పి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా నాలుగు సంవత్సరాలుగా కడప జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖలో పనిచేస్తున్న అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ జ్యోతి,కృష్ణయ్య జిల్లా అవినీతి అక్రమాలపై విద్యార్థి, సంఘాల ఆధ్వర్యంలో ఆధారాలతో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ రాష్ట్ర డైరెక్టర్ మల్లికార్జునకి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థి యువజన ప్రయాస సంఘాల ఫిర్యాదు మేరకు అక్టోబర్ 24,25వ తారీఖున వెనుకబడిన తర్వాత సంక్షేమ శాఖ జెడి చిన్నబాబును విచారణ అధికారిగా నియమించి జిల్లాలో రెండు రోజులు పాటు జిల్లాలోని వార్డెన్లను విద్యార్థి యువజన ప్రజా సంఘాల నాయకులతో పాటు జిల్లాలోని వార్డెన్లతో వేరువేరుగా విచారణ చేసి వారిద్వారా పిర్యాదులు స్వీకరించడం జరిగిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై జరిగిన విచారణ వివరాలు వెల్లడించి అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిని ప్రభుత్వానికి సరెండర్ చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విచారణ జరిగి 20 రోజులు అవుతున్న వివరాలు వెల్లడించకుండా బాధ్యులపై చర్యలు తీసుకోపో కుండా ఉండాడానికి రాష్ట్ర స్థాయి అధికారులను సైతం అక్రమంగా సంపాదించినా డబ్బులతో కోనేం దుకు ఏబిసిడబ్ల్యుఓలు ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరిగితుందని పేర్కొన్నారు. ఆలస్యం జరిగితే వాస్తవాలు తారుమారు అయ్యే అవకాశం ఉన్నందున డైరెక్టర్ మల్లికార్జున గారు స్పందించి అవినీతి అక్రమాల కు పాల్పడిన వారిని సస్పెండ్ చేసి ప్రభుత్వానికి సరైన చేయాలని కోరారు.

## వివాహ వేడుకల్లో రితీష్ రెడ్డి



**పోరుమామిళ్ల,మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల పట్టణం ఎస్టి కాలనీకి చెందిన అనిగాని రాములయ్య మరియు శ్రీమతి అనిగాని అమ్మని ల కనిష్ట పుత్రిక వెంకట శృతిలయ, వెంకటేష్‌ల వివాహ మహోత్సవానికి శనివారం బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితేష్‌రెడ్డి పాల్గొని అక్షింతలు వేసి నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సాధనకారి రంతు, పోరుమామిళ్ల సొసైటీ చైర్మన్ కల్లూరి కృష్ణారెడ్డి, పోరుమామిళ్ల మండలం టిడిపి అధ్యక్షులు భైరవ ప్రసాద్, మాజీ అధ్యక్షుడు కొండా కృష్ణారెడ్డి, మాజీ శ్రీశైలం బోర్డు డైరెక్టర్ సీతా వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## యన్.ఆర్.ఐ కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

### ఏ.ఐ.యస్.బి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి 2026-2027 విద్యా సంవత్సరానికి గాను ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ఎన్ఆర్ఐ గుంటూరుముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ఎన్ఆర్ఐ కళాశాలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సగిలి రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. యన్.ఆర్.ఐ. కళాశాల యాజమాన్యంపై చర్యలు కోరుతూ శనివారం బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ జిల్లా కార్యాలయ ఏడి ప్రభాకర్ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వా అనుమతులు లేకున్నా, 2026- 2027 విద్యా సంవత్సరం గాను అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైందని తప్పుడు ప్రచారాలు చేసుకుంటూ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని వారు వాపోయారు.కళాశాల బిల్డింగ్ నిర్మాణం ప్రారంభం కాలేదని, అప్పుడే బిల్డింగ్ పూర్తి అయినట్లు వ్యాన్ సౌకర్యం కలదు అని ప్రచారాలు చేసుకోవడం ఏంటి అని వారు ప్రశ్నించారు. కార్పొరేట్ ఎన్ఆర్ఐ కళాశాల బాల,బాలికలకు ప్రత్యేక తరగతులు అని ప్రచారం చేసుకుంటూ అడ్మిషన్ల ప్రక్రియ మొదలుపెట్టారని వెంటనే జిల్లా అధికారులు ఎన్ఆర్ఐ గుంటూరు కళాశాలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కొత్త బస్టాండ్ నుండి రైల్వే స్టేషన్ కు పోయే దారిలో ఎన్ఆర్ఐ కళాశాల పేరిట ఆఫీస్ ఏర్పాటు చేసి అడ్మిషన్లు చేస్తున్నారని వారు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న గుంటూరు ఎన్ఆర్ఐ కార్పొరేట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని లేని ఎడల భారత విద్యార్థి బ్లాక్ ఆధ్వర్యంలో ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

## అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమం చేసిన హాల్ గంగాధర్ రెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందులలోని అయ్యప్ప పూజా కార్యక్రమాన్ని అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు అయ్యప్ప భక్తులు భజన గీతాలతో అందరినీ ఆకట్టుకున్నారు స్వామి అయ్యప్ప శరణమయ్యప్ప హరిహరపుత్ర అయ్యప్ప అంటూ భజనలు అయ్యప్పలు చేశారు తదనంతరం అయ్యప్పలకు పులివెందుల వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి అయ్యప్ప స్వాములకు అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భక్తాదులు పాల్గొన్నారు

## వైద్య వృత్తే పరమావధిగా ఎన్నో సేవలు

### 47 ఏళ్ల సర్వీస్ తో పలు సేవా కార్యక్రమాలు

### ప్రముఖ వైద్యుడు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు డా.ఎస్ఎఫ్ బాషా









**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వైద్య వృత్తే తన పరమావధిగా భావించి తన 47 ఏళ్ల వైద్య వృత్తిలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి మండల ప్రజలతో పాటు జిల్లా ప్రజల్లో గుర్తింపు పొందిన వ్యక్తి ప్రముఖ వైద్యుడు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు డా.ఎస్ఎఫ్ బాషా. 1978, నవంబర్ 16న భారత్ క్లీనిక్ పేరుతో ఒక వైద్య చికిత్స కేంద్రాన్ని ప్రారంభించి, ఎంతో మంది పేద ప్రజలకు, అనాధలకు అండగా నిలిచారు. కంటి, దంత సమస్యలు, మధుమేహం, స్త్రీ సంబంధిత వ్యాధులు, కీళ్లు, మోకాళ్ల నొప్పులు తో పాటు ఇతరత్రా వైద్య ఆరోగ్య సమస్యలపై ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. వైద్య వృత్తిలో ఓ వైపు సేవలందిస్తూ మరోవైపు తన రాజకీయ ప్రస్థానంలో కూడా జడ్పీటీసీ సభ్యునిగా మండల ప్రజలకు చేరువై అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. అలాగే లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ స్థాపన ద్వారా గ్రామీణ ప్రజలకు నాణ్యమైన విద్య అందించడమే ప్రధాన లక్ష్యంగా అహర్నిశలు శ్రమించారు. ఆయన జడ్పీటీసీ హయాంలో ఉర్దూ ఘర్ షాదిఖాన, ప్రజలకు త్రాగునీరు అందించే సౌకర్యం తదితర అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసేందుకు కృషి చేశారు. గడిచిన 47 ఏళ్ల వైద్య వృత్తితో ఎంతో మంది పేద ప్రజలకు, సామాన్యులకు అనేక సేవలందించి, బాషా డాక్టర్ గా పేరు ప్రఖ్యాతలను సంపాదించారు.

## రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్సెస్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక మైదుకూరు రోడ్డు లోని రాణి తిరుమల దేవి కాలేజ్ ఆఫ్ సైన్స్ లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర లో భాగంగా కళాశాల ప్రాంగణంలో కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ మరియు విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొని కళాశాల ప్రాంగణంలో ఉన్న చెత్తచెదారని తొలగించి కళాశాల ప్రాంగణాన్ని చాలా చక్కగా శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ టి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థిని విద్యార్థులు అందరూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర సేవా కార్యక్రమంలో పాల్గొనడం ఒక అద్భుతమైన అవకాశమని , అలాగే మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు ఎలాంటి రోగాలకు గురి కాకుండా కాపాడుకునే అవకాశం ఉంటుంది. దానికి పరిశుభ్రత ప్రధాన కారణమని అలాంటి పరిశుభ్రత కార్యక్రమాన్ని మనమందరం ఆచరించి సమాజాన్ని ఆచరింప చేయాలని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి డైరెక్టర్ సుబ్బరాయుడు ఏవో రాజు పాల్గొని ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థిని విద్యార్థులచే స్వచ్ఛంద ప్రతిజ్ఞ చేయించారు.

## మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల పుస్తకాల సేకరణ



కాశినాయన, మేజర్‌న్యూస్ : శనివారం కాశినాయన మండలంలోని 17 గ్రామ పంచాయతీల నుండి మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ పై వ్యతిరేకంగా కోటి సంతకాల పుస్తకాలను సేకరించి పోరుమామిళ్ల వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి మరియు కాశీనాయన జడ్పిటిసి డి.సత్యనారాయణ రెడ్డి వారి సమక్షంలో కాశి నాయన మండల పార్టీ అధ్యక్షులు హనుమంత రెడ్డి, మరియు జిల్లా ఆక్టివిటీ మెంబర్ మరియు కాశినాయన మండల అబ్జర్వర్, చిత్త, రాజశేఖర్ రెడ్డి, అలాగే ప్రచార విభాగ మండల సెక్రెటరీ, పెసల గణేష్ కలసి పుస్తకాలను అందజేశారు.

## ప్రజలకు చిన్నారులకు వ్యక్తిగత పరిశుభ్రత అవగాహన కార్యక్రమం

### మండల అభివృద్ధి అధికారి సురేష్



**గోపవరం, మేజర్‌న్యూస్:** బద్వేల్ నియోజకవర్గం పెద్ద గోపవరం గ్రామంలోప్రజలకు చిన్నారులకు వ్యక్తిగత పరిశుభ్రత అవగాహన కార్యక్రమని మండల అభివృద్ధి అధికా రి సురేష్ ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూస్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర వ్యక్తిగత మరియు సామాజిక పరిశుభ్రత థీమ్స్ కార్యక్రమమును ఉన్నదా అధికారుల ఆదేశాల మేరకు అధికారులు శనివారం గోపవరం గ్రామపంచాయతీ పెద్ద గోపవరం అంగన్వాడీ కేంద్రము మరియు యూపీ స్కూల్ నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర వ్యక్తిగత మరియు సామాజిక పరిశుభ్రత థీమ్స్ కార్యక్రమమును గౌరవ మండల అభివృద్ధి అధికారి వారి అధ్యక్షతన జయప్రదంగా జరిపించడం అయినది వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల మరియు గ్రామ ప్రజాప్రతినిధులు ప్రజలు అధికారులు అందరూ హాజరై పిల్లలకి ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత కార్యక్రమం పై అవగాహన కల్పిస్తూ చక్కటి ఆరోగ్య సూత్రాలు పొందే విధానాన్ని తెలుపుతూ వివరించారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలోని మహానంది పల్లె ప్రభుత్వ పాఠశాల నందు, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా, చెట్లు నాటే కార్యక్రమాన్ని, ఐసిడిఎస్ సూపర్వైజర్ ,హరిప్రియ ఆధ్వర్యంలో ఎంపీడీవో మహబూబ్ బీ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక చెట్టును నాటాలన్నారు . తద్వారా వాతావరణ కాలుష్యం పూర్తిస్థాయిలో నిర్వియమైపోవాలని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని వారితో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త, రమాదేవి ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థినిలకు అవగాహన

### కేజీబీవీలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం - ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దేవానంద రాజు

**వల్లూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ దేవానంద రాజు హాజరయ్యారు, ఈ సందర్భంగా దేవానంద రాజు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత అంటే మన పరిశుభ్రతే. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ఆరోగ్యానికి ముఖ్య ఆధా రం అన్నారు, పాఠశాలలు, ఇళ్లు, పరిసరాలు శుభ్రంగా ఉంటే విద్యార్థులు ఆరోగ్యంగా ఎదుగుతారు అని వివరించారు, పరిశుభ్రతపై విద్యార్థుల్లో అవగాహన పెంచేలా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ముందుకు సాగుతోందని చెప్పారు, అనంతరం కేజీబీవీ ప్రిన్సిపాల్ నసీం మునిషా విద్యార్థినిలతో కలిసి పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రత చేపట్టారు, అనంతరం ర్యాలీ కూడా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు బాలికలు ఆరోగ్యంగా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరి, స్నానం, చేతుల శుభ్రత, పరిసరాల పరిశుభ్రత వంటి అలవాట్లు ఆరోగ్యాన్ని కాపాడతాయి అని సూచించారు, ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు..



## స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్‌కు సిగ్గుచేటు

### విశాఖపట్నం బీచ్‌లో లిక్కర్ కాంట్రాక్టు ఏ.పీ అసెంబ్లీ స్పీకర్‌కు ఇవ్వాలి - వైసీపీ రాష్ట్ర ఎస్ఈసి సభ్యుడు సాయినాథ శర్మ ఎద్దేవా

**కమలాపురం, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో అమలులో ఉన్న చట్టాలను తుంగలోకి తొక్కి విశాఖ బీచ్‌లో పెగ్గులు వేసే సంస్కృతి రావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించడం యావత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సిగ్గుచేటని వైసీపీ రాష్ట్ర ఎస్.ఈ.సి. సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఏపీ అసెంబ్లీ స్పీకర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కమలాపురంలో శనివారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడారు. గోవా బీచ్ లాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న చట్టబద్ధమైన నిబంధనలను తుంగలోకి తొక్కి విశాఖ బీచ్‌ను గోవా లాగా మార్పు చేయాలని చట్టాలను తయారు చేసే అసెంబ్లీ స్పీకర్ స్థానంలో ఉండి అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో పరిపాలన సజావుగా చేయాల్సింది పోయి, క్యాసినో కల్చర్‌ను లిక్కర్‌ను విశాఖలో పర్యాటకుల కోసం అభివృద్ధి చేయాలని అయ్యన్నపాత్రుడు పేర్కొనడం స్పీకర్ స్థాయికి తగదని ఆయన దుయ్యబట్టారు. విశాఖ బీచ్‌లో లిక్కర్ కాంట్రాక్ట్, క్యాసినో కాంట్రాక్ట్ స్పీకర్ అయ్యన్నపాత్రుడుకు ఇస్తే ఆయన తన ఆలోచనల ద్వారా బాగా నిర్వహిస్తారని ఎద్దేవా చేశారు. దేశంలో ఒరిస్సా నుంచి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలకు సముద్రతీరం బీచ్లు విస్తారంగా ఉన్నాయన్నారు. కానీ మన స్పీకర్ వ్యాఖ్యానించినట్లు ఇతర రాష్ట్రాల్లో ఎవరు కూడా వాళ్ల రాష్ట్ర స్థాయిని దిగజార్చే విధంగా మాట్లాడలేదన్నారు. ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా అనుభవం సాధించిన అయ్యన్నపాత్రుడు వృద్ధాప్యంలో ఇటువంటి దుర్బుద్ధి ఎందుకు పుట్టిందో అర్థం కావడం లేదన్నారు. సాంప్రదాయాలకు సనాతన ధర్మానికి మన దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రగామీగా నిలుస్తోందన్న విషయం అయ్యన్నపాత్రుడు మర్చిపోయినట్లు ఉందన్నారు. ఒకరోజు గోవాకు పోయి రాగానే అయ్యన్నపాత్రుడు ఆంధ్రప్రదేశ్ లోని విశాఖ బీచ్‌ను గోవా లాగా మార్చాలని, రాష్ట్రంలో లిక్కర్ పేకాట క్యాసినో విషయంలో ఉన్న నిబంధన లను సరళీకృతం చేయాలని పేర్కొనడం గమనిస్తుంటే కూటమి ప్రభుత్వములోని నాయకులు పాలన పట్ల ఎంత శ్రద్ధ వహిస్తున్నారో ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు. అయ్యన్నపాత్రుడు మాట్లాడిన మాటలను రాష్ట్ర ప్రజలందరూ గమనించి ఆయనను హేళనగా చూస్తున్నారన్నారు. రాబోయే అసెంబ్లీ సమావేశాలలో అయ్యన్నపాత్రుడు సర్వ చూపి రాష్ట్రంలో జూదం బహిరంగ ప్రదేశాల్లో మధ్య నిషేధం వంటి విషయాల్లో ఉన్న నిబంధనను తొలగించడానికి చట్టం తెచ్చి కూటమి ప్రభుత్వాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆయన హేళనగా పేర్కొన్నారు. రాష్ట్రంలో పరిపాలన గాడిద తప్పి ఎవరి ప్రయోజనాల కోసం వారు తప్పిస్తున్న విషయం అయ్యన్నపాత్రుడు మాట్లాడిన మాటలు ద్వారా అర్థమవుతోందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం లోని పెద్దలు ఇటువంటి అభ్యంతరకరమైన వ్యాఖ్యలను ఖండించి ఆంధ్రప్రదేశ్ పరువు ప్రతిష్టలు కాపాడే విధంగా తమ అనుచర వర్గ నాయకులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు.



## మూలన పడ్డ మినరల్ వాటర్ ప్లాంట్

### ఇబ్బందుల్లో లింగారెడ్డి పల్లె ప్రజలు - పునరుద్ధరించాలని వేడు కోలు

కలసపాడు మేజర్ న్యూస్.. కలసపాడు మండలంలోని లింగారెడ్డిపల్లి గ్రామపంచాయతీలో 2011 వ సంవత్సరంలో సమగ్ర వాటర్ షెడ్ పథకం కింద సుమారు 9.4 లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ మూలన పడింది. దీనిని ఏర్పాటుచేసినప్పటినుండి రెండున్నర సంవత్సరములు మాత్రమే అప్పటి తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రస్తుత రా చెరువు, నీటి సంఘం అధ్యక్షులు, కొత్తపల్లి నిమిలయ్య గారి, చిన్న రంగారెడ్డి దానిని నడిపించారు. అయితే అప్పట్లో సర్పంచుల పరిపాలన రాగానే దానిని వైసిపి గారు తీసుకొని నడపలేక కరెంటు బిల్లులు కట్టలేక పంచాయతీలో నడపలేక, ముదిరెడ్డిపల్లె మినరల్ ప్లాంట్, మరియు లింగారెడ్డి పల్లె మినరల్ వాటర్ ప్లాంట్ ను మోతేశారు మూత వేశారు. 2014 నుండి 2025 వరకు వాటి నిర్వహణ గురించి ఎవరు పట్టించుకునే నాధుడే లేరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లింగారెడ్డి పల్లి గ్రామ పరిధిలో సుమారు 2000 జనాభా కలిగిన లింగారెడ్డి పల్లె ,హృదయ పేట, నల్లగొండ పల్లె ,పంచాయతీ పరిధిలో ఉన్న ప్రజలు మినరల్ వాటర్ లేక ఫ్లోరైడ్ తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు .ప్రజల భాగ్యస్వామ్యంతో( 85,000) కట్టి ప్రారంభించిన మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రస్తుత ఉన్న ప్రభుత్వం వారైనా చర్యలు తీసుకొని పునరుద్ధరించాలని ప్రజలు కోరుచున్నారు. ఈ విషయంపై స్పందించిన రా చెరువు నీటి సంఘం అధ్యక్షులు, నిమిలయ్య గారి కొత్తపల్లి. రంగారెడ్డి కుమారుడు,పాండురంగారెడ్డి( చంటన్న )మాట్లాడుతూ ఈ మినరల్ ప్లాంట్ విషయాన్ని తెలుగుదేశం పార్టీ నాయకురాలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మతో మరియు యువ నాయకులు బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రితీష్ రెడ్డి



తో మాట్లాడి తదుపరి పనులు చేపడతామని అన్నారు.